# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





కేంద్ర మంత్రులను కలిసిన బిజెపి టౌన్ అధ్యక్షులు శ్రీ నివాస్....!


అనంతపురము | సంపుటి:02 | సంచిక:149 | శుక్రవారం | జనవరి 31, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana





# వీరేమి ప్రజాప్రతినిధులు..?

## వీరితో ప్రజాస్వామ్యం పరిరక్షింపబడుతుందా..?

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

"ఉందిలే మంచికాలం ముందు ముందునా అందరూ సుఖపడాలి నందనందనాఎం దుకో సందేహమెందుకోరానున్న విందులో నీవంతు అందుకోఎందుకో సందేహమెం దుకోరానున్న విందులో నీవంతు అందుకోఆ రోజూ అదిగో కలదూ నీ ఎదుట"అని అలనాడు నట సార్వ భౌముడు తెలుగు ప్రజల ఆరాధ్యుడైనా అన్న నందమూరి తారక రామారావు రాముడు భీముడు సినిమాలో చూపించిన చందాన ఆ అన్న స్థాపించిన పార్టీలో చంద్రన్న సారధ్యంలో నడుస్తూ లోకేషన్న నైన చూసి నేర్చుకోకపోతే ఇంకెప్పుడు నేర్చుకొంటారు..ఇంకేమి మీరు ఇంకొకరికి నేర్పుతారు అన్న సందేహాలు కూటమి లో ఉన్న టీడీపీ ఎమ్మెల్యే ల పై కొన్ని కఠోర వాస్తవాలు వెలువడుతున్నాయి. "ఆత్మశుద్ధి లేని ఆచారమది యేలభాం దశుద్ధి లేని పాకమే లచిత్తశుద్ధి లేని శివపూజ లేలరావిశ్వదాభిరామ వినుర వేమ."అన్నట్లుగా చేసే పనిలో చిత్తశుద్ధి ఉంటే చిన్న అక్షరం రాయాలన్న రాయడం కుదరదు. ఒక వేల ఎవడైనా రాసిన అది ఖచ్చితంగా ఖండించాల్సిందే.ప్రజాసేవ పేరుతో ప్రజలకోసం నిజంగా నేటి రాజకీయ నాయకులు పూర్తి స్థాయి లో అవినీతి మరక అంటించుకోకుండా ఉంటున్నారా అంటే ఉత్తుత్తి మాటలే వస్తాయి.అంత నీతి వంతమైన రాజకీయాలు ఉంటే ఎందుకు రాత్రికి రాత్రే ఊసరవెల్లి రంగులు మార్చినట్లు పార్టీలు మారుస్తున్నారు. ఇన్ని రాజకీయ పార్టీలు పుట్టుకొస్తున్నాయి.


మిగతా 2లో

- -వీరు చట్ట సభల్లో శాసనాలు చేస్తారా..
- -అందుకేనా ఈ ప్రజలు ఇలా అయ్యింది ..
- -చొక్కాలు మార్చినట్లు పార్టీలు మారచ్చు..
- -చరిత్ర చూస్తే అంతా విచిత్రంగా ఉంటుంది..
- -వీరిపై వార్తలు రాస్తే రైలు పట్టాలపై పడేస్తారా..
- -తప్పు లేనప్పుడు తడబాటు ఎందుకు..
- -వెంట్రుకలు పీకడం ..పట్టాలపై పడేస్తే సరిపోతుందా..
- -పరువు తక్కువ పనులు చేసి నప్పుడేమైంది ఈ పౌరుషం..
- -ఉసరవెల్లి రాజకీయాలు చేయొచ్చు..
- -ఉన్నది రాస్తే ఉలికి పాటెందుకు..
- -నాడెంత మందిని పట్టలెక్కిం చారో మరి..
- -జగనన్న జమానా లో జరిగి నప్పుడు..
- -కూటమిలో పట్టు సడలిపో యిందా ..
- -చంద్రన్న సహనం సొంతం పనికి రాకుండా పోతుందా..
- -ఆరు నెలలకే ఇలా అయితే ఎలా. .
- -ఇలా అనుకుంటే పవన్ కళ్యాణ్, లోకేష్ ఇంకెన్ని చేయాలి..
- -ప్రజాసేవంటే పెత్తనాలు చేయడం కాదుగా..
- -అభ్యంతరాలు ఉంటే నిరభ్యం తరంగా తెలపాలి..
- -ఇలా బెదిరిస్తే అన్నీ బైటికీ రాకుండా ఉంటాయా..
- -ఎందుకీ బెదిరింపులు...ఎందు కింత బరితెగింపు..
- -ఓ ఎమ్మెల్యేలు ఏమిటికీ మురిసిపాటు..

# సిఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ 3వ సమావేశం

- -15 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- -ఈ పెట్టుబడుల ద్వారా 19,580 ఉద్యోగాల కల్పన
- -మూడు నెలల్లో అర్సెల్లార్ మిట్టల్ స్టీల్, బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- -పెట్టుబడులు త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా అధికారులు ట్రాకింగ్ చేయాలి
- -దావోస్‌లో ఆసక్తి చూపిన డిపి వరల్డ్, ఏపీ ముల్లర్ మార్క్స్ వంటి సంస్థలతో సంప్రదింపులు జరపాలి
- -SIPB సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో పెట్టుబడులపై కూటమి ప్రభుత్వ ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మూడో సమావేశంలో 15 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. దీంతో ఎస్ఐపిబీ ఇప్పటివ రకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల విలువ రూ. 3 లక్షల కోట్లు దాటాయి. వీటితో పాటు అర్సెల్లార్ మిట్టల్, ఎన్టిపిసి, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ వంటి సంస్థలు పెట్టుబడులకు ఇప్పటికే లైన్‌క్లియర్ అయ్యింది. రూ. 1.36 లక్షల కోట్లతో ఏర్పాటయ్యే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ పరిశ్రమకు, రూ. 96,000 కోట్లతో ఏర్పాటయ్యే బిపిసిఎల్ వంటి ప్రాజెక్టులకు మరో మూడు నెలల్లో శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు అన్ని అనుమతులు పూర్తి చేసి ప్రాజెక్టులను గ్రౌండ్ చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. 7 నెలల్లో మూడుసార్లు ఎస్ఐపిబి సమావేశం : రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 7 నెలల కాలంలో తీసుకువచ్చిన పాలసీలు, అందిస్తున్న సహకారంతో పెట్టుబడుల రాక ఆశాజనకంగా సాగుతోంది. మొదటి ఎస్ఐపిబి సమావేశంలో రూ. 83,987 కోట్లు, రెండో ఎస్ఐపిబిలో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ రోజు జరిగిన మూడవ ఎస్ఐపిబి



సమావేశంలో మరో రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. నేడు ఆమోదం పొందిన 15 ప్రాజెక్టుల ద్వారా రూ. 19,580 మందికి ఉపాధి లభిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు రూ. 3,10,925 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 3,12,576 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.

ప్రాజెక్టుల పురోగతిపైనా సమీక్ష : పెట్టుబడులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా అధికారులు ట్రాకింగ్ చేయాలని సిఎం సమావేశంలో అధికారులకు సూచించారు. రూ.10 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టే ప్రతి ప్రాజెక్టు పురోగతిని తప్పనిసరిగా ట్రాకింగ్ చేయాలని సిఎం ఆదేశించారు. గత రెండు ఎస్ఐపిబి సమావేశాల్లో ఆమోదం తెలిపిన ప్రాజెక్టుల పురోగతి పైనా ఈ రోజు చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతరం చర్చలు జరుపుతూ సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సూచించారు.


మిగతా 2లో


# ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్: మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

'మన మిత్ర' ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో ఈరోజు మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పేరుతో 3,132 కి.మీల పాదయాత్ర చేశాను. ఈ ఆలోచన యువగళం పాదయాత్ర నుంచి మొదలైంది. నా ప్రసంగాలు చూస్తే మీకు అర్థమవుతుంది. ఒక బటన్ నొక్కితే సినిమా చూస్తున్నాం, భోజనం వస్తోంది, క్యాబ్ వస్తుంది. ఒక బటన్ నొక్కితే ప్రభుత్వం ఎందుకు ప్రజల వద్దకు రాదనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఆ ఛాలెంజ్ ను నేను స్వీకరిస్తున్నాని ఆనాడు చెప్పా. అందుకే 'మన మిత్ర' ప్రజల చేతిలోని ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించడం జరుగుతోంది అని మంత్రి లోకేశ్ అన్నారు.



# ప్రత్యేక హోదాతోనే సంపద సృష్టి

- -పార్లమెంటులో ఈసారైనా హోదా సాధనపై గళం విప్పండి
- -ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వైఎస్ షర్మిల బహిరంగ లేఖ



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

విభజిత ఆంధ్రపదేశ్ రాష్ట్రానికి 5 ఏళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని నాటి కాంగ్రెస్ సారథ్యంలోని UPA ప్రభుత్వం హామీ ఇచ్చింది. పార్లమెంట్ వేదికగా 5 ఏళ్ల పాటూ ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని దివంగత నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు ప్రకటించారు. ఆనాడు కేంద్ర క్యాబినెట్ కూడా ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేందుకు ఆమోదించింది. రాష్ట్ర విభజన తర్వాత కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో అధికారం చేపట్టిన పార్టీలు ప్రత్యేక హోదా అంశాన్ని పూర్తిగా మరుగున పడేశాయి. రాష్ట్ర విభజన సమయంలో ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న బీజేపి 5 ఏళ్లు కాదు 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇవ్వాలని వాదించింది. బీజేపి అధికారంలోకి వచ్చాక ఏపీకి 10 ఏళ్ల పాటూ ప్రత్యేక హోదా అంటూ ఎన్నికల సమయంలో తిరుపతి వేదికగా ప్రకటన చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు స్వయంగా 10 ఏళ్లు హోదా ఇస్తామని మాట ఇచ్చారు. హోదాతో పాటు విభజన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో అధికారంలో వచ్చిన NDA ప్రభుత్వం ప్రత్యేక హోదాపై మాట మార్చింది. ప్రత్యేక హోదా ఇవ్వవలసిన అర్హత ఏపీకి లేదని, ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని మాట మార్చారు. గడిచిన 10 ఏళ్లలో హోదా కాదు కదా ఏ ప్యాకేజిలు కూడా రాష్ట్రానికి రాలేదు.కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధించడంలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయి. రాజకీయ వైరుద్యాలతో ఏపీ ప్రజల ఆత్మగౌరవాన్ని మోడి దగ్గర తాకట్టు పెట్టారు. ఒకరి తర్వాత ఒకరు మోడి దగ్గర మోకరిల్లారే తప్పా ప్రత్యేక హోదా సాధించింది లేదు. బీజేపి ప్రత్యేక హోదా ఇస్తుందని 2014లో మీరు ఎన్డీఏలో భాగస్వామ్యం అయ్యారు.10 ఏళ్లు కాదు 15 ఏళ్లు హోదా కావాలని డిమాండ్ చేశారు. 5 ఏళ్లు హోదాతో సాధించేది ఏమీ ఉండదు అన్నారు. ప్రజలు నమ్మి అధికారం ఇస్తే కేంద్ర క్యాబినెట్ లో పదవులు అనుభవించారు తప్పిస్తే ఉపయోగం లేదు. ప్రత్యేక హోదా అంధ్రుల హక్కు నినాదంతో గెలిచి మొదటి 5 ఏళ్ల పాలనలో హోదా సాధించడంలో ఘోరంగా విఫలమ య్యారు. హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి అని చెప్పి హోదా ఏమైనా సంజీవనినా అంటూ ఎద్దేవా చేశారు. హోదా అని మాట్లాడితే జైల్లో పెట్టించారు. హోదా కంటే రెట్టింపుగా ప్యాకేజీ అంటూ చెప్పుకొచ్చారు. హోదా, ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీల పేరుతో బీజేపీ మోసం చేస్తే రాజకీయ ఒత్తిడిల కారణంగా బయటకు వచ్చి అరకొర ఉద్యమాలు చేసిన మీరు.. 2024 ఎన్నికల నాటికి హోదా అంశాన్ని పూర్తిగా మరిచిపోయారు. టీడీపీ డిమాండ్ల నుంచి సైతం హోదా అంశాన్ని పక్కకు పెట్టేశారు. నమ్మించి మోసం చేసిన మోడీ గారు మళ్ళీ మీకు దేవుడు అయ్యాడు. ఆంధ్రుల మనోభావాలను దెబ్బకొట్టిన అదే బీజేపీతో మళ్ళీ జతకట్టి రాష్ట్రంలో రెండో సారి అధికారంలోకి వచ్చారు. మళ్ళీ కేంద్రంలో పదవులు అనుభవిస్తున్నారు తప్పిస్తే హోదా సాధనపై చిన్న మాట కూడా లేదు. ప్రత్యేక హోదాను మీరు, మోడీ గారు కలిసి ముగిసిన అధ్యాయంగా మార్చారు.దశాబ్ద కాలంగా అమలు జరగని విభజన హామీలువిభజన చట్టం 13వ షెడ్యూల్‌లో పారిశ్రామికంగా వెనుకబడి ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు అనేక మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని పొందుపరిచారు. రాష్ట్రంలో దుగ్గరాజపట్నం వద్ద దశలవారీగా నూతన భారీ నౌకాశ్రయాన్ని నిర్మించి మొదటి దశ 2018 కల్లా పూర్తి చేస్తామని ప్రకటించారు. కడప జిల్లాలో సమగ్ర, భారీ ఉక్కు కర్మాగారం సెయిల్ సహకారంతో నిర్మించాలి. విశాఖపట్నంలో నూతన రైల్వేజోన్ ఇప్పటికే ఏర్పాటు చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఫీల్డ్ ముడి చమురు శుద్ధి కర్మాగారం, పెట్రో రసాయన సముదాయాన్ని నెలకొల్పాలి. విశాఖపట్నం చెన్నై పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కావాలి. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నుంచి హైదరాబాద్‌కు ర్యాపిడో రైలు, రోడ్డు అనుసంధానం చేయటానికి కేంద్రం చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలోనూ, విజయవాడ-గుంటూరు-తెనాలిలో మెట్రో రైలు సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. 13వ షెడ్యూల్‌లో చేర్చిన మౌలిక వసతులు, పరిశ్రమలకు సంబంధించి ఒక్క అంశం కూడా అమలు జరగలేదు.


మిగతా 2లో

## మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం

**ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద మంటలు**
**కాలిపోయిన 15 గుడారాలు**
**ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదన్న అధికారులు**

ప్రయాగ్‌రాజ్ :ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మరోసారి అపశృతి చోటుచేసుకుంది. ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 15 గుడారాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది.ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. దాదాపు పదిరోజుల క్రితం రెండు గ్యాస్ సిలిండర్లు పేలి భారీగా మంటలు చెలరేగిన ఘటనలో 18 టెంట్లు కాలిపోయాయి. అంతేకాకుండా, నిన్న జరిగిన తొక్కిసలాటలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

# వీరేమి ప్రజాప్రతినిధులు..?

మొదటిపేజీ తరువాయి

పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పిన పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు. పత్రికను పైకి తేవడానికి ఆయన ఎన్నో కొత్త విధానాలు వెతికి పట్టుకొనేవారు. అలాంటి పత్రికలపై కొంతమంది అక్షరజ్ఞానం లేక అనుభవం లేక కేవలము చిల్లర కోసం చిన్నబోయే పనులు చేసే చిల్లర గాల్ల వల్ల పత్రికలపై ఈరోజు పెద్ద స్థాయిలో పరువు తక్కువ కూతలు కూస్తున్న సంఘటన లు చోటుచేసు కుంటున్నాయి.ప్రజాస్వామ్య వ్యవస్థ కు పత్రికా వ్యవస్థ అనేది ప్రధాన మైన సమాచార సాధనంగా ఉన్నాయి. అందుకే నవ్యాంధ్ర ప్రదేశ్ రూపశిల్పి అమరావతి అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంటే మీడియా మీడియా అంటే చంద్రబాబు అన్న ధోరణి ఇప్పటికి ఉంది.ఆయనొక్కడే తెలుగు నాట మీడియా ను గుర్తించి సముచిత స్థానం ఇచ్చేది.అలాంటి మార్గదర్శి పాలనలో కూడా మీడియా పై అనుచిత వ్యాఖ్యలు చేసే స్థాయికి వచ్చారంటే కేవలం మీడియా వైఫల్యమని చెప్పాలి. సంఘాల ముసుగులో చిల్లర చేష్టలు..చదువు సంధ్య అనుభవం, అక్షర పరిజ్ఞానం లేని వారిని అందలం ఎక్కించి తమ ఆదాయ వనరుల కోసం నేతల కాళ్ళ దగ్గర మొకరిల్లడంతో మీడియా అంటే ముష్టి కోసం తప్ప మంచి కోసం లేదన్న నానుడి రావడంతో నే నేడు వెంట్రుకలు పీక్కోమంటున్నారు ...రైలు పట్టాలపై పడుకోబెడతమంటున్నారు. ఇంకా పోలీస్ స్టేషన్లలో బైన్డోవర్ చేయిస్తున్నారు. ఇంకా అనేక రకాల హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మీడియా అన్నది సమాజ హితం కోసం కాకుండా సరదాలు సంబరాల కోసం ప్రెస్ అనే బోర్డ్ వేసుకుని అసలు సమాజంలో ఎన్ని వ్యవస్థలు ఉన్నాయో కనీస అవగాహన తన పేరు కూడా సరిగా రాయలేని వారు మీడియా రంగంలోకి వచ్చి దోపిడీ లు చేసి దండుకుంటున్న దయనీయ స్తితికి రావడంతో దాడులు పెరిగి పోతున్నాయి. ఇందుకోసమే రాజకీయమంటే రాత్రికి రాత్రే నాయకుడు కావడం అన్న ధోరణి లో దనమనే అహంతో మదమెక్కి కొట్టుకుంటున్న వారు ఆధనం దోచుకోవడానికి దారులు చూసుకుంటున్న వారు కూడా మీడియా అంటే దారి దోపిడీ గాల్ల వలే అత్యంత దయనీయంగా చూస్తూ డిగజారి మాట్లాడుతున్నారు. నాడు రాజకేయ నాయకుడు అంటే తెల్లటి దుస్తులు ఎంత స్వచ్ఛంగా ఉంటాయో అంత స్వచ్ఛంగా ఉండేవారు.ఇప్పటికి ఆనాటి రాజకీయ వారసత్వం ఉన్న నేతలు ఎంతో హుందాతనంగా రాజకీయాలు చేస్తున్నారు. రాష్ట్ర విభజన తరువాత రోజు రోజుకు నేతల తీరు కూడా చౌకబారు తనంగా మారిపోయింది.కారణం ఒక నాడు ఒక గ్రామ పెద్ద చెప్పిందే వేదం.ఇప్పుడు ఇంటికొక పెద్ద తయారు కావడం ఎన్నికల ప్రభావితం కూడా అంతే స్థాయిలో ఉండటంతో మితిమీరిన రాజకీయ విధానాలు ,లోపించిన ఐక్యత ఇలా వెరసి రాజకీయాల్లో కూడా హుందాతనం తగ్గిపోయి బరితెగింపు మాటలు తన్నుకు వస్తున్నాయి. దేశానికి ఐఏఎస్ లను తీర్చిదిద్దే జ్ఞాని అయి రాజకీయ రంగు పులుముకున్న తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావే సంయమనం కోల్పోయి వెంట్రుకలు పీకే స్థాయికి వస్తే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ ఏమి పీకిన ఏమి చేసిన తప్పుపట్టాల్సిన పనే ఉండదు ఇలా ఈ నేతల మాదిరి చేయాలంటే సినీ జీవితం నుంచి రాజకీయ జీవితంలోకి వచ్చిన జనసేనాని వెంట్రుకలను పీకడం,రైలు పట్టాలపై పడుకోబెట్టడం మొదలు పెట్టి ఉంటే ఇక నెత్తి మీద కాదుగా శరీరంలో వెంట్రుకలు ఉండవు...రైలు పట్టాలు కూడా సరిపోక కొత్త రైలు మార్గాలు కనిపెట్టే పరిస్థితి ఉండేది. అలానే వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్ లు ఇంకేమి చేయాలి మరి. ప్రజాస్వామ్యములో లోపాలు ఎత్తి చూపే బాధ్యత పత్రికలకు ఉంది.. అది సహేతుకంగా ఉండాలి. అలానే లోపాలు ఉన్నాయంటే వాటిని సరి చేసుకుని ఇంకోసారి వేలెత్తి చూపే పని లేకుండా బ్యాలెన్స్ గా వెళ్లే పద్దతి ఉంది.ఈ రెండూ లేక రోత రాతలు రోత పనులు ఉంటే ప్రజాస్వామ్యం రోడ్డెక్కి నాట్యమాడుతుంటే నవ్వి పోతుంది నేటి సమాజం.కావున నేతలు నీతి తప్పకుండా ఉంటూ నీతి లేని రాతలు రాస్తే వాటిని అరికట్టేందుకు సరైన మార్గాన్ని ఎంచుకోవాలే తప్ప ఇలా నడి బజారులో నోరు అదుపుతప్పి తే నేటి కాలంలో అనోటికే ప్రమాదం తప్పదని మేధావులు హెచ్చరిస్తున్నారు.

# సిఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ 3వ సమావేశం

మొదటిపేజీ తరువాయి

అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సిఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్రస్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష జరపాలని ప్రధాన కార్యదర్శికి సిఎం సూచించారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థలు, జాతీయ-అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని అన్నారు. దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపించిన దుబాయ్‌కు చెందిన డిపి వరల్డ్, డెన్మార్క్‌కు చెందిన ఎపి ముల్లర్-మార్క్స వంటి సంస్థలతో సంప్రదింపులు జరిపి, సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలన్నారు. పర్యాటక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని... ఈ రంగంలో 20 శాతం వృద్ధి సాధించాలని చెప్పారు. తాజా పెట్టుబడుల వివరాలు :ఎస్ఐపిబి మూడో సమావేశంలో ఆమోదం తెలిపిన 15 ప్రాజెక్టులు.. పునరుత్పాదక విద్యుత్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రానున్నాయి. నవయుగ ఇంజినీరింగ్ : అల్లూరి సీతారామరాజు జిల్లా గుజ్జిలిలో 1,500 మెగావాట్లతో, చిత్తంవలసలో 800 మెగావాట్ల ప్రాజెక్టును నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ రూ. 14,328 కోట్లతో ఏర్పాటు చేస్తోంది. 3,450 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.మేఘా ఇంజినీరింగ్ : అన్నమయ్య జిల్లాలో కొమ్మూరులో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రూ. 10,300 కోట్లతో 3,000 మందికి ఉపాధి కలిగేలా పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును నెలకొల్పనుంది. యాస్పరి :అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో 118.80 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు యాస్పరి రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆసక్తి కనబరించింది. ఈ ప్రాజెక్టు రాకతో 150 మందికి ఉపాధి లభిస్తుంది. అనంతపూర్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురంలో 178.20 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును అనంతపూర్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 972.23 కోట్లతో 225 మందికి ఉపాధి కలిగించేలా ఏర్పాటు చేయనుంది. కడప రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసత్య సాయి జిల్లాలో కడప రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1,163.11 కోట్లతో 300 మందికి ఉపాధి కలిగేలా 231 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు నెలకొల్పనుంది.ఎకోరెన్ ఎనర్జీ ఇండియా : అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఎకోరెన్ ఎనర్జి ఇండియా ప్రైవేట్ 201.30 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టును రూ. 1,651 కోట్లతో నిర్మించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 255 మందికి ఉపాధి కలుగుతుంది. అయానా పవర్ :ఎకోరెన్ లిమిటెడ్ నుంచి అయానా రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 4,435 కోట్లతో కర్నూలు జిల్లాలో పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. 498.30 మెగావాట్ల సామర్థ్యంతో నెలకొల్పే ఈ పవర్ ప్లాంటుతో 630 మందికి ఉపాధి దక్కనుంది.ఆంపిన్ ఎనర్జీ :ఎకోరెన్ లిమిటెడ్ నుంచి ఆంపిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు, నంద్యాలలో రూ. 3,142 కోట్లతో 350 మెగావాట్ల సామర్థ్యం ఉన్న పవన-సౌర విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పనుంది. 1,200 మందికి ఉపాధి కలుగుతుంది. ఎస్ఏఈఎల్ : ఒకొక్కటి 300 మెగావాట్ల సామర్ధ్యంతో మొత్తం 600 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు ఎస్ఏఈఎల్ సోలార్ ఏర్పాటు చేస్తోంది. రూ. 3,456 కోట్లతో 2,070 మందికి ఉపాధి కలిగేలా అనంతపురం, కడప, నంద్యాలలో ఈ ప్లాంట్లను నెలకొల్పనుంది. టాటా పవర్ :అనంతపురంలో 400 మెగావాట్ల సామర్థ్యంతో రూ. 2,000 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పనుంది. ఈ కేంద్రం ద్వారా 1,380 మందికి ఉపాధి లభిస్తుంది. ఎన్ఎస్ఎల్ రెన్యూవబుల్ సీపీపీ : ఎకోరెన్ నుంచి ఎన్ఎస్ఎల్ రెన్యూవబుల్ సీపీపీ ప్రైవేట్ లిమిటెడ్ 50 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విండ్, సోలార్ హైబ్రిడ్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. దీనికి రూ. 567 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. 170 మందికి ఉపాధి కలుగుతుంది.కోరమండల్ :కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ రూ. 1,539 కోట్లతో కాకినాడ జిల్లాలో తమ ఫెర్టిలైజర్ ప్లాంటును విస్తరించేందుకు పెట్టుబడులు పెట్టేందుకు తాజాగా ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ ప్లాంటు ఏర్పాటు ద్వారా 750 మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి.అలెప్, ఈఎంసీ కొప్పర్తి : కోడూరులో 6 వేల మందికి ఉపాధి కల్పించేలా రూ.305 కోట్లతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలెప్) ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టనుంది. అలాగే ఈఎంసీ కొప్పర్తి కడప జిల్లాలో కూడా ఇదే రంగంలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్న సంస్థల్ని సమన్వయం చేసుకుంటూ, త్వరితగతిన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా చేసేందుకు కన్వీనర్‌ను నియమించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జిల్లాలో కలెక్టర్ స్థాయి నుంచి రాష్ట్రంలో పైస్థాయి అధికారుల వరకు త్వరగా అనుమతులు వచ్చేలా, క్షేత్రస్థాయిలో తలెత్తే అవరోధాలను అధిగమించేలా కన్వీనర్‌కు బాధ్యత అప్పగించాలని అన్నారు.

# ప్రత్యేక హోదాతోనే సంపద సృష్టి

మొదటిపేజీ తరువాయి

విభజన చట్టంలో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమలోని 4 జిల్లాలు, ఉత్తరాంధ్రలోని 3 జిల్లాలను మొత్తం 7 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించారు. వీటికి బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజ్ ఇచ్చి అభివృద్ధి చేస్తామని ఆ నాటి ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. అంటే ఈ జిల్లాలకు సుమారు రూ.24 వేల కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి. కానీ ఆచరణలో మూడేళ్లపాటు రూ.1050 కోట్లు మాత్రమే నిధులు విదిల్చారు. 2015, 2016, 2017 సంవత్సరాలలో ఏడాదికి రూ.350 కోట్లు చొప్పున ఇచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ఊసేలేదు. విభజన చట్టంలో సెక్షన్ 94(3) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రాజధాని నిర్మాణం కోసం కావలసిన సౌకర్యాలు సృష్టించటానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మద్దతు ఇవ్వాలి. దీనికి ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం రూ.42,935 కోట్లు అంచనా వేసి నివేదిక ఇచ్చింది. కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చింది. 2015 అక్టోబర్ 22న రాజధానికి శంకుస్థాపన చేసిన నరేంద్ర మోడి రాష్ట్రానికి చెంబుడు నీళ్లు , గుప్పెడు మట్టి మాత్రమే అందించారు. ఇప్పుడు రూ.15 వేల కోట్ల రుణానికి కేంద్రం గ్యారెంటీ ఇస్తే అదే గొప్పలా భావిస్తున్నారు. హోదానే రాష్ట్ర అభివృద్ధికి సంజీవని.హోదాతోనే సంపద సృష్టిరాష్ట్రం అప్పుల్లో ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు.. హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనం. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కోసం కేంద్రం వద్ద దేహి అని ప్రాధేయపడటం కాదు.. హోదా ఉంటే కేంద్రమే 30 శాతం నిధులు రాష్ట్రాన్ని ఇవ్వాల్సి ఉంటుందని ఇప్పటికైనా తెలుసుకోండి. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం దావోస్ ల చుట్టూ తిరగడం కాదు.. హోదాతో రాష్ట్రానికి కంపెనీలు క్యూ కడతాయని గ్రహించండి. పరిశ్రమలకు భారీ రాయితీలు, వందశాతం ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు, వందశాతం ఇన్ కం టాక్స్ రాయితీలు ఉండటంలో పరిశ్రమలు రెక్కలు కట్టుకొని రాష్ట్రానికి వస్తాయి. దీంతో లక్షల్లో ఉద్యోగాల కల్పన జరుగుతుంది. పన్ను రాయితీలతో అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. సగం ధరకే విద్యుత్ పంపిణీ జరుగుతుంది. ఇప్పటికే హోదా సాధించుకున్న రాష్ట్రాల్లో పరిశ్రమల అభివృద్ధి 4 వందల రెట్లుగా ఉంది. ఇన్ని లాభాలు హోదాతో సాధ్యం అవుతుంటే.. వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఉంటే ఎంత అభివృద్ధి ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రత్యేక హోదా ఇవ్వకుంటే మద్దతు ఉపసహరించుకోండికేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే అవకాశం మీకు ఉన్నప్పుడు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా అడగడానికి మీకు ఇబ్బంది ఏంటని ప్రశ్నిస్తున్నాం. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న మోడీ గారు..రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలి. ఈ నెల 31 నుంచి జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మీ పార్టీ ఎంపీలు తమ గళం విప్పాలి. 10 ఏళ్లు హోదా ఇస్తామని ఇచ్చిన మాట మీద ప్రధాని మోడీ గారిని నిలదీయాలి అని షర్మిల లేఖలో పేర్కొన్నారు.

# ఆహా ఏమి రుచి.. అనరా దర్బార్ కు వచ్చి

**రుచికరమైన వంటలతో భోజన ప్రియులను ఆకర్షిస్తున్న దర్బార్ హోటల్!**
**జి.కొండూరు బైపాస్ రోడ్డు పక్కన గుమ...గుమ వాసనలతో దర్బార్ హోటల్!**




ప్రజాభూమి ప్రతినిధి ,జి. కొండూరు

ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి అనే పాట విన్నారా.. మాంసాహారులకు ఇష్టమైన బిర్యానీ తినాలని అనిపిస్తుంది. అందుకే దర్బార్ హోటల్ బిర్యానీ సైతం ప్రస్తుతం ఎప్పుడు చూసినా భోజన ప్రియులతో నిండుగా కనిపిస్తున్నాయి.ఇలా ప్రజల ఆదరణ పొందుతున్న బిర్యానీ హోటల్ దర్బార్ గా చెప్పుకోవచ్చు.పలు రకాల ఆఫర్లను సైతం ప్రకటిస్తూ.... భోజన ప్రియులను ఆకర్షిస్తుండటం హోటల్ దర్బార్ గా చెప్పుకోవచ్చు. జి.కొండూరు లో బైపాస్ రోడ్డు పక్కన దర్బార్ హోటల్ లో తక్కువ ధరలకే నాణ్యమైన బిర్యాని విక్రయిస్తున్నారని కస్టమర్లు ఆనందాన్ని వ్యక్తం చేశారు.జి.కొండూరు బైపాస్ రోడ్డు వద్ద నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా సాగుతూ ఉంటాయి.ఈ నేపథ్యంలోనే ఇక్కడ దర్బార్ హోటల్ ను ఏర్పాటు చేయడంతో,ఈ హోటల్ ఏర్పాటు చేసిన సమయం నుండి బిర్యానీ ప్రియులు అధికంగా ఇక్కడ తింటూ హోటల్ ను ఆదరిస్తుండడం విశేషం!అంతేకాదు రుచిలో, శుచిలో ఏ మాత్రం తీసిపోని విధంగా దర్బార్ హోటల్ నిర్వహిస్తుండడంతో, భోజన ప్రియులు ఈ హోటల్ బాట పడుతున్నారు. ఇలా దర్బార్ హోటల్ కు వచ్చే అభిమానుల కోసం ఈ హోటల్ యజమాని పండగలకు బంపర్ ఆఫర్ లు ప్రకటిస్తూ ఉండడం విశేషం! నాణ్యమైన వంటకాలను హోటల్ దర్బార్ అందిం చడంతో...భోజన ప్రియుల రద్దీ సైతం పెరిగిందని చెప్పుకోవచ్చు.తక్కువ ధరలకు నాణ్యమైన చికన్, దమ్, ఫ్రై బిర్యాని,వింగ్స్ బిర్యాని,రాంబో బిర్యానీ, మొగలాయి బిర్యాని,నార్త్ ఇండియన్,మటన్ బిర్యానీ,ఫిష్ బిర్యానీ,లక్నో బిర్యానీ,ప్రాన్స్ బిర్యానీ, చైనీస్, పుల్కా (గోధుమ పిండి) రోటి, బటర్ నాన్,కుల్చా ఇలా పలు రకాల రుచికరమైన వంటలను అందిస్తూ దర్బార్ హోటల్ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.జి.కొండూరులో బిర్యానీ..పేరు వినగానే ఎవరికైనా నోరూరిపోవాల్సిందే.. అలాంటి బిర్యాని ఎక్కడ దొరుకుతుందంటే దర్బార్ హోటల్ గా చెప్పుకోవచ్చు.దర్బార్ హోటల్ ముందు నిత్యం బిర్యానీ ప్రియులు లొట్టలేసుకుంటూ వెళ్లడం విశేషం! హోటల్స్ లో పలు రకాల బిర్యానీలు ఉన్నా.. వాటిలో దర్బార్ హోటల్ బిర్యాని మంచి బ్రాండ్ ఇమేజ్ గా చెప్పుకోవచ్చు.తింటే గారెలు తినాలి అన్నది పెద్దల మాట.. అయితే తింటే దర్బార్ హోటల్ బిర్యానీయే తినాలి అన్నది నవతరం మాట గా చెప్పుకోవచ్చు.అలాగే ఆదివారం రోజు కోర మీను చాపల పులుసులతో... చేపల ఫ్రై తో అత్యుత్తమైన క్వాలిటీతో పలు రకాల వంటలను అందిస్తూ హోటల్ దర్బార్ భోజన ప్రియులను ఆకర్షిస్తూ ఉండడం విశేషం! రుచికరమైన బిర్యానీని ఆస్వాదించాలంటే... దర్బార్ హోటల్ కి వెళ్లాల్సిందే...!

# శ్రీ అష్టలక్ష్మీ దేవాలయంలో వసంత పంచమి వేడుకలు

**అష్టలక్ష్మి దేవాలయం పూజారి పద్మనాభ శర్మ!**



ప్రజాభూమి ప్రతినిధి,జి.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని బైపాస్ రోడ్డు పక్కన నెలకొని ఉన్న శ్రీ అష్టలక్ష్మి అమ్మవారు దేవాలయంలో తేదీ.3-2-2025 న సోమవారంఉ.8-00.గం.నుండి వసంత పంచమి సందర్భముగా, సరస్వతీపూజ విద్యా లక్ష్మీ అమ్మవారి అభిషేకములు అక్షరాభ్యాసం పూజలు జరపబడునని, శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి దేవాలయ పూజారి పద్మనాభ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసంత పంచమిని శ్రీ పంచమి అని కూడా పిలుస్తారని,హిందూ సంప్రదాయంలో ఈ రోజుని సరస్వతీ దేవికి అంకితం చేశారన్నారు.ప్రతి సంవత్సరం ఈ వసంత పంచమి రోజున చాలా మంది తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం శుభప్రదంగా భావిస్తారని,ఈ వసంత పంచమి రోజున ఏ కార్యం జరిపించినా అంతా శుభమే జరుగుతుందని పద్మనాభ శర్మ తెలిపారు.

పూజా వివరాలకు ఫోన్:9849825492 సంప్రదించగలరని కోరారు.

# నాటికి-నేటికీ ఆక్సుర్డ్ స్కూల్ విద్యార్థులదే హవా

**విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టే విద్యాలయం!**
**కొల్లి నాగేశ్వరరావు పర్యవేక్షణలో విద్యాబోధన!**



ప్రజాభూమి ప్రతినిధి
జి. కొండూరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు గ్రామంలో ఆత్కూర్ రోడ్ లో నెలకొని ఉన్న ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థినీ-విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరుస్తూ.. జి.కొండూరులో నాటికి-నేటికి ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులదే హవ గా కొనసాగుతుందని చెప్పవచ్చు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అవగాహన కలిగిన ఉపాధ్యాయులతో, ఉత్తమ అవార్డు గ్రహీత ఆక్స్ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ కొల్లి నాగేశ్వరరావు పర్యవేక్షణలో విద్యా బోధన అందిస్తూ,ప్రతిభావంతులైన విద్యార్థులకు పట్టంకట్టి వారికి ఉజ్వల భవిష్యత్తునిచ్చే ఆలయం ఆక్స్ఫర్డ్ స్కూల్ గా చెప్పవచ్చు.అందుకే ఇందులో తమ పిల్లల్ని చేర్చేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పోటీపడుతుంటారు.ఉత్తమ విద్యా బోధనతో ఆక్స్ఫ ర్డ్ స్కూల్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ర్యాంకులతో పాటు ఉన్నత స్థానాల్లో ఉంటా రు. అందుకే ఇందులో చదవాలని చాలా మంది విద్యార్థులు కోరుకుంటారు.

ఉన్నత విలువలతో కూడిన పాఠాలును బోధించడం, అలాగే క్రమశిక్షణతో కూడిన బోధన అందించడం ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఈ సందర్భంగా నే ఉత్తమ అవార్డు గ్రహీత ఆక్స్ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ కొల్లి నాగేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ,విద్యార్థినీ- విద్యార్థులు చిన్న ప్పటి నుంచి మంచి విద్యను అభ్యసిస్తేనే ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి విలు ఉంటుందని కొల్లి నాగేశ్వరరావు తెలిపారు. అలాగే విజయవాడ బిషప్ అజరయ్య గర్ల్స్ హైస్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి పోటీ లలో ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు జి.కొండూరు మండల స్థాయి లో ఎంపిక అవ్వడంతో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే క్విజ్ పోటీ లో ప్రథమ బహుమతి రిష్వ మాధురి,9 వ తరగతి , హర్షవర్ధన్ 9 వ తరగతి,వ్యాసరచన పోటీ లో ద్వితీయ బహుమతి విశ్వ మాధురి 9వ తరగతి ఎంపిక అవ్వడంతో...ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్,డాక్టర్ లక్ష్మీష చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ సందర్భం గానే కొల్లి నాగేశ్వరరావు విద్యార్థినీ-విద్యార్థులను అభినందించారు.

# పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నూతన అధ్యక్షులుగా శిస్టు గోపి





ప్రజాభూమి పలాస:

మాజీ మంత్రివర్యులు సిదిరి అప్పలరాజు ఆశీస్సులతో ఇటీవల నియమితులైన శిష్టు గోపిని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస పట్టణ యువత ఈరోజు దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ కోసం మరియు డాక్టర్ శిధిర అప్పలరాజు గారు కోసం, టౌన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో మరింత సమయం కేటాయించి ప్రజల సమస్యలు తెలుసని వాటి పరిస్కారం కోసం రాజీలేని పోరాటం చేసి ప్రజల అభిమానం పొంది,పార్టీ విజయానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్య క్రమ ంలో కొత్త ్తప ల్లి వాసు, బోనెల గణపతి, లండ పాపారావు, నెయ్యల శివకుమార్, నందిగాం.ప్రసాద్, తోట సోమేష్, కొవ్వురు.రాజేష్, కరుమూజు.లక్ష్మీపతి మొదలగువారు పాల్గొన్నారు.

అక్టోబర్,



## సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులకు హెల్మెట్ వాడకం పై రోడ్డు ప్రమాదాలు తగ్గించే ఉద్దేశంతో అవగాహన సదస్సు.



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరక కాకినాడ ఎస్ డి పి ఓ ఎ ఎస్ పి దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో, కాకినాడ ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్, ట్రాఫిక్-2 ఇన్స్పెక్టర్ డి రామారావు, ట్రాఫిక్ సురంపాలెం ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థిని, విద్యార్థులతోలి కాకినాడ టౌన్ హాల్ నుండి జిలాని సెంటర్ వరకు హెల్మెట్ వాడకం పైన, రోడ్డు ప్రమాదాలు తగ్గించలనే ఉద్దేశంతో, ట్రాఫిక్ నియమ నిబంధనల పైన అవగాహన కార్యక్రమము నిర్వహించినారు. ట్రాఫిక్ రూరల్స్ పై అవగాహనలో భాగంగా హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదంతో మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించలని నినాదాలతో ర్యాలీ నిర్వహించినారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని. ద్విచక్ర వాహనం నడుపు ప్రతి ఒక్క సభ్యులు అందరు విధిగా హెల్మెట్ ధరించి వాహనము నడపాలని, ప్లకార్డ్స్ పట్టుకుని వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించిన వాహన దారులతో, హెల్మెట్ ధరించని వాహన దారులకు, హెల్మెట్ ధరించుటవలన ఉపయోగాలు తెలియజేయడంతో, హెల్మెట్ ధరించని వాహనదారులు హర్షద్వానాలతో అభినందనలు తెలియజేసినారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వాహనదారులకు గులాబీలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. తదుపరి ర్యాలీ నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులను ప్రజలు దారి పడుగున లిషేక్ హాండ్స్ తో అభినందించారు

## కాకినాడ ఐడిఏ సభ్యుల ఆధ్వర్యంలో మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్బంగా ఘన నివాళి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న మహాత్మ గాంధి విగ్రహానికి కాకినాడ ఐడిఎ సభ్యుల చే ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన ధైర్య అమరవీరుల త్యాగాలను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం అమరవీరుల దినోత్సవం లేదా షహీద్ దివాస్ జరుపుకుంటారనిఈ హృదయ విదారకమైన రోజు గౌరవనీయమైన 'జాతిపిత' మహాత్మా గాంధీ వర్ధంతి కూడా అని వారి అంతిమ త్యాగాలను స్మరించుకోవడం ద్వారా, నిస్వార్థ వీరులకు నివాళులు అర్పించుకుందామని అన్నారు. కాకినాడ ఐడిఎ సి డి హెచ్ కన్వీనర్ డా శ్రీవల్లి మాట్లాడుతూ" జనవరి 30న, 1948లో మహాత్మా గాంధీ హత్యను గుర్తుచేసుకుంటూ జరుపుకుంటామని, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అందరు అమరవీరులకు కూడా నివాళులు అర్పించడానికి, వారి ధైర్యసాహసాలు, దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థ సహకారాలను గుర్తించడానికి ప్రతి సంవత్సరం గౌరవించబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ అద్యక్షులు డా వి వి రావు డా నాగేంద్ర డా సిరాజ్ భవాని పాల్గొన్నారు.

## సమ్ విధానం గౌరవ అభియాన్ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా అధ్యక్షులు శ్రీ బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బాలాజీ చెరువు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది సుమారు 1750 మంది పాల్గొన్నారు ఆదిత్య ప్రగతి కైట్ మరియు పి ఆర్ కాలేజీల నుండి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు గారు మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించాలని భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఈ రాజ్యాంగ విలువలు పట్ల చిత్తశుద్ధి ఉందని సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో ముందుకు పోతుందని అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా అధ్యక్షులు చిట్రాపాపారావు రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరు సూర్యనారాయణ రాష్ట్ర మీడియా ప్రతినిధి పెద్దిరెడ్డి రవి కిరణ్ నర్సాపురం ఇంచార్జ్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య మేధావులు సెల్ కన్వీనర్ ముత్త నవీన్ సీనియర్ నాయకులు పైడా కృష్ణ మోహన్ రాష్ట్ర బిల్డింగ్ కమిటీ మెంబర్ గట్టి సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్వనాధపల్లి శ్రీనివాసరాజు తుమ్మల పద్మజ జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు కుక్కిలిగడ్డ గంగరాజు జిల్లా కోశాధికారి చోడిశెట్టి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు పైడా రవీంద్ర జిల్లా కార్యదర్శి కాళ్ళ పెదకాపు ఈ కార్యక్రమం జిల్లా ఇన్చార్జి లు గోరకపూడి చిన్నయ్య దొర బుర్ర కృష్ణంరాజు ఏడిద కృష్ణ మరియు మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గాంధీజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

### -జాతిపితకు ఘన నివాళి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహాత్మా గాంధీ ఆశయాలు గొప్పవని, ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. మహాత్మా గాం ధీ వర్ధంతి సందర్భంగా గురువారం వైసిపి కార్యాలయంలో నాయకులు గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ఏ శివ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, నక్కలపల్లి శ్రీరామ్ రెడ్డి, జిల్లా నాయకులు శివ శంకర్ రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున, రా మచంద్ర, నాగేంద్రబాబు, టౌన్ ప్రెసిడెంట్ మన్సూర్ ఖాన్, వార్డు ఇన్చార్జులు సహేరా బాను, నౌషాద్, ఫారూఖ్, మనోజ్ మింటు, రామకృష్ణారెడ్డి, ఆసిఫ్ ఖాన్, కురుబ శ్రీనాథ్, అయూబ్ బేగ్, దాదు, న్యాత రెడ్డి, నరసింహులు, డిష్ చందు, బాపూజీ నగర్ శ్రీరాములు, కవిత, నాగేంద్ర, శ్రీరాములు, బాబాజాన్ తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానిక ఐదులాంతర్ల సర్కిల్ లో ఉన్న గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం తో పాటు వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ కలలుగన్న సమాజ స్థాపన కోసం అందరూ ఐకమత్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయండి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన ప్రైవేటు విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని బిసి కళాశాల వసతి గృహంలో విద్యార్థి సంఘాల నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డిలు మాట్లాడారు. అనంతపురం సోమలదొడ్డి దగ్గర ఉన్న నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టీ.చరణ్ మూడవ అంతస్తు నుంచి దూకి మరణించాడరన్నారు మరణం పై సమగ్రమైన విచారణ చేపట్టాలని, నారాయణ కళాశాలను సీజ్ చేయాలని, నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని, విద్యార్థులపై నారాయణ కళాశాలలో ఫీజులు వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజుల నుంచి అనేక రూపాలలో పోరాటాలు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికి పోలీస్, విద్యాశాఖ అధికారులు నారాయణ కళాశాలపై కేసు నమోదు చేయడం, సీజ్ చేయడం చేపట్టలేదన్నారు. కళాశాలపై వెంటనే శాఖ పరమైన చర్యలు చేపట్టాలని శుక్రవారం శ్రీ సత్య సా యి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ చేపట్టమన్నారు. అప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకుని కళాశాలను సీజ్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు చంద్రశేఖర్, నరసింహ మూర్తి, హసేన్, మంజునాథ్, హుస్సేన్, నరేష్, ఆఫ్రిద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాపుజీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయం- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలో పయనించి రాష్ట్రం తద్వారా దేశాభివృద్ధిలో భాగస్వాములమవుదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతకు బాపూజీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి

**- పెండింగ్ ఫారం-18 దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి**

**- అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు**

ప్రజాభూమి ప్రతినిది,విజయవాడ:

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీఐ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) పటిష్ట అమలుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆర్‌డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న లెక్కింపు ఉంటుందని తెలిపారు. షెడ్యూల్ విడుదలతోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ ముగింపు తేదీ మార్చి 8 వరకు కోడ్‌ను పకడ్బందీగా అమలుచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించేలా డివిజన్, జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఎంసీసీ నియమ నిబంధనలు, ఉల్లంఘనలపై చర్యలు తదితర అంశాలను వివరించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల అధికారిక కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయకూడదని, పొలిటికల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, చిహ్నాలు వంటివి తొలగించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో రాజకీయపరమైన ఫొటోలు, పోస్టర్లు వంటివి తొలగించాలన్నారు. కోడ్ అమలుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తాయన్నారు.

2024, డిసెంబర్ 30 వరకు 78,238 మంది ఓటర్లు:

పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 2024, డిసెంబర్ 30 వరకు చూస్తే ఎన్‌టీఆర్ జిల్లాలో 101 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 45,540 మంది పురుషులు, 32,685 మంది మహిళలు, 13 మంది టీజీ ఓటర్లు మొత్తం 78,238 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో పేరు నమోదుకు వీలుకల్పించే ఫారం-18 పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలన్నారు.

ఒక పోలింగ్ స్టేషన్ పరిధిలో వెయ్యి ఓట్లు కంటే ఎక్కువగా ఉన్నట్లయితే అవసరమైన ఆగ్జలరీ పోలింగ్ బూత్‌లకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సలీం మృతి మిస్టరీ పై విచారణ జరిపించండి

### పెద్దాపురం డిఎస్పీకి వినతి పత్రం అందించిన కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం

జర్నలిస్ట్ షేక్ సలీం మృతి మిస్టరీ పై పోలీసులు లోతుగా విచారణ చేసి తగిన న్యాయం చేయాలని కోరుతూ సలీం కుటుంబ సభ్యులు జర్నలిస్టు సంఘ నేతలు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజుకు ఫిర్యాదు చేశారు. జనవరి 9వ తేదీన సామర్లకోట భీమేశ్వర స్వామి బ్రిడ్జి కాలువలో పడిపోయిన సలీం మృతదేహం 29 వ తేదీన పాత బొంబాయి చెరువు కాలువలో మృతదేహం లభ్యం కావడం, 20 రోజులు పాటు ఆ మృతదేహం కాలువలో ఉన్నప్పటికీ కుళ్ళిపోకపోవడం, కిలోమీటర్ మేర లాకులు దాటి మృతదేహం లబ్బింగ్ కావడం వంటి అంశాలతో పాటు సలీం కాలువలో దూకేసారని చెబుతున్న ప్రత్యక్ష సాక్షి ఓ మహిళ తోపాటు మరి కొందరు సలీం మృతికి కారకులు కావడం ఆయన ఆస్తిని కాచేయడం వంటి అంశాల పై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, 20 రోజుల పాటు సలీం మృతదేహం గాలించకుండా పోలీసులు తాత్సారం చేయడం వంటి అంశాలను డీఎస్పీ దృష్టికి కుటుంబ సభ్యులు జర్నలిస్టులు స్థానికులు తీసుకువచ్చారు. కాబట్టి సలీం మృతి పై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు సలీం కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, ఈ కేసును క్రిమినల్ స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలీం భార్య ఈశ్వరి ఇద్దరు కుమారులు, జర్నలిస్టు సంఘ నాయకులు నవీన్ రాజ్, మున్ని, ఎం డి అధికారి , దళిత సంఘ నాయకులు లింగం శివ, పెద్దాపురం కౌన్సిలర్ ఎండి జిలాని, పెదపూడి మండల జర్నలిస్టు లు, సలీం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో పదోవ తరగతి పుస్తకాలు పంపిణీ

**క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత భవిష్యత్తు ఎంఈఓ పుల్లయ్య**

**మీ సంతకమే ఆటోగ్రాఫ్ కావాలి ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్**

ప్రజాభూమి, బ్రహ్మంగారి మఠం:

మైదుకూరుకు చెందిన మిత్ర కమిటీ,నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు గురువారం నాడు పదోవ తరగతి విద్యను అభ్యసిస్తున్న 37మంది విద్యార్థులకు ఉచితంగా ఎస్ ఎస్ సి కి సంబంధించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేయడం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య,శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ హాజరుకాగా వారి చేతుల మీదుగా పుస్తక పంపిణీ కార్యక్రమం కమిటీ సభ్యులు చేపట్టారు ఈ సందర్భంగా ఎంఈఓ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో రాబోవు 10వ తరగతి పరీక్షలను కష్టపడి చదివి మంచి మార్కులు సంపాదించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు సమయం చాలా ముఖ్యమైందని ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలని ఆయన తెలిపారు మరొక విశిష్ట అతిథి ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యనే సిరిసంపదలని విద్యతోనే సమాజం లో సాధించలేనిది ఏది లేదు అని సమాజంలో గుర్తింపు,గౌరవం విద్యతోనే సాధ్యమని విద్యార్థులు పరీక్షా సమయంలో ఒత్తిడికి లోను కాకుండా సమయాభావాన్ని పాటిస్తూ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత ఫలితాలను సాధించి పాఠశాలకు,గురువులకు,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని వచ్చే విధంగా తయారు కావాలని మనం ఒకరి దగ్గర సంతకం తీసుకోవడం కాదు మనం ఒకరికి ఆటోగ్రాఫ్ ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనూష వల్ల రంగారెడ్డి నేస్తం సేవా సంస్థ ప్రతినిధి కొండారెడ్డి,ఉపేంద్ర మీ కోసం విష్ణువర్ధన్, హార్స్ సొసైటీ ఎర్రంపల్లి రవి, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు



## 3న 'పురం' మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

### -టిడిపి తో జతకట్టిన 16 మంది వైకాపా కౌన్సిలర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్న ఇంద్రజ గత సంవత్సరం ఆగష్టు నెలలో తన పదవికి రాజీనామ చేశారు. దీంతో అప్పటి నుంచి దాదాపు మూడు నెలల పాటు పురం చైర్ పర్సన్ ఖాళీగా ఉంది. మూడు నెలల పాటు కౌన్సిల్ రద్దు అయ్యే అవకాశం ఉండడంతో నవంబర్ నెలలో రెండవ వైస్ చైర్మన్ గా ఉన్న బలరామిరెడ్డిని మున్సిపల్ శాఖ డెలిగేట్ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చివరకు పూర్తి స్థాయిలో చైర్మెన్ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు చేపట్టింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మరో మూడు రోజుల్లో చైర్మెన్ ఎంపిక జరుగుతున్న నేపథ్యంలో గురువారం టిడిపి కౌన్సిలర్లతో పాటు టిడిపితో జత కట్టిన వైసిపి కౌన్సిలర్లను టిడిపి నాయకులు క్యాంపుకు బయలుదేరి వెళ్లారు. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా హిందూ పురం మున్సిపాలిటీలో ఉన్న 38 వార్డుల్లో ఏకంగా 30 వార్డుల్లో అధికార వైకాపా కౌన్సిలర్లు విజయం సాధించగా ఆరు వార్డుల్లో తెలుగుదేశం, చెరో ఒక వార్డులో బిజెపి, ఎంఐఎం అభ్యర్థులుగా గెలుపొందారు. ఎన్నికల అనంతరం బిజేపి, ఎంఐఎం అభ్యర్థులు తెలుగుదేశం పార్టీలోకి చేరిపోయారు. దీంతో టిడిపి బలం 8 కి చేరింది. అప్పట్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్ ఇంద్రజను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నుకోవడం జరిగింది. ఇదిలా ఉండగా సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఒక్కసారిగా మున్సిపాలిటీలో ముఖచిత్రం మారిపోయింది. ఎలాగైనా మున్సిపాలిటీలో పట్టు సాధించాలని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రతిష్టాత్మకంగా తీసుకుని మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని భావించి ఈ దిశగా పావులు కదిపారు. దీంతో పదిమంది వైకాపా కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ కండువాను ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో కప్పుకున్నారు. దీంతో ఎమ్మెల్యే, ఎంపీ ఓటుతో తెలుగుదేశం పార్టీ బలం 20కి చేరుకుంది. తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థిగా ఆరో వార్డు కౌన్సిలర్ డిఈ. రమేష్ కుమార్ పేరును ఎమ్మెల్యే ప్రతిపాదించారు. అయితే విజయవాడలో తుఫాన్ బీభత్సం కారణంగా మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఆలస్యం కావడంతో టీడీపీలో చేరిన పదిమంది వైకాపా కౌన్సిలర్లలో నలుగురు తిరిగి వైకాపాలోకి వెళ్లిపోయారు. దీంతో మళ్లీ తెలుగుదేశం బలం పడిపోయింది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం శ్రేణులు ఒకింత ఢీలా పడ్డాయి. అయితే ఎమ్మెల్యే అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని తెలుగుదేశం ఖాతాలో వేసుకోవాలని భావించి తమదైన శైలిలో పావులు కలిపారు. తెలుగుదేశం పార్టీ చైర్మన్ స్థానాన్ని చేజిక్కించుకునేలా సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. దీంతో మళ్లీ వైకాపాకు చెందిన ఎనిమిది మంది వైకాపా కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. దీంతో కూటమి కౌన్సిలర్లతో పాటు వైకాపాలోకి చేరిన వారితో కలుపుకొని టిడిపి బలం 24 చేరుకుంది. దీంతో మున్సిపల్ చైర్మన్ స్థానం మళ్లీ తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మారింది. ఇకపోతే మరో మూడు రోజుల్లో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించే అవకాశం ఉండడంతో కౌన్సిలర్లు ఎవరూ చేజారి పోకుండా ఉండేలా తెలుగుదేశం అధిష్టానం ఆదేశం మేరకు స్థానిక సీనియర్ నేతలు కౌన్సిలర్లను క్యాంపుకు తరలించారు. కూటమి కౌన్సిలర్లతో పాటు వైకాపాకు చెందిన 10 మంది కౌన్సిలర్లు క్యాంపుకు వెళ్లినట్లు సమాచారం. కాగా మరో ఆరుగురు వైకాపా కౌన్సిలర్లు సైతం లోపాయికారి ఒప్పందం మేరకు చైర్ పర్సన్ ఎన్నిక జరిగితే గైర్హాజరు అవుతారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశం మేరకు సీనియర్ టిడిపి నాయకులు ప్రత్యేక వాహనాల్లో కౌన్సిలర్లతో పాటు పలువురు కుటుంబ సభ్యులను క్యాంపుకు తీసుకెళ్లారు. 3వ తేదీన నేరుగా మున్సిపల్ కార్యాలయంలో జరిగే చైర్మెన్ ఎన్నిక సమయానికి అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకున్నట్లు సమాచారం. క్యాంపుకు వెళ్లిన 24 మంది కౌన్సిలర్లతో పాటు ఎంపీ, ఎమ్మెల్యే ఓటుతో తెలుగుదేశం పార్టీకి 20 సంఖ్యాబలం ఉండడంతో ఆ పార్టీ చైర్మెన్ గా డిఈ. రమేష్ కుమార్ ఎన్నిక లాంఛనమే. ఎన్నిక సజావుగా జరిగితే తిరిగి మున్సిపాలిటీలో తెలుగుదేశం పాగా వేయడం ఖాయం.

ప్రజాభూమి

ఏలూరు

## బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో ముందుకు వెళదాం జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



అభివృద్ధి బాటలో ముందుకు వెళుతూ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో కిషోర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతం పైన బిజెపి పార్టీ దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ఏలూరు జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గా చౌటపల్లి. విక్రమ్ కిషోర్ రెండవసారి ఎన్నికైన సందర్భంగా వారిని మరియు రాష్ట్ర ప్రధాన కార్య దర్సులు గారపాటి. సీతారామాం జనేయులు ని ఈ రోజు అనగా గురువారం చౌదరి కార్యాలయం లో మర్యాద పూర్వముగా కలిసి పుష్ప గుచ్చం , అయోధ్య బాల రాముని చిత్ర పటముతో శాలువా తో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి. ప్రసాద్ , జీలుగుమల్లి మండల అధికార ప్రతినిధి కొండపల్లి. ప్రసాద్ , మండల అధ్యక్షులు గుడ్ల. రాంబాబు , మండల కార్యదర్శి పులగం. సుబ్బారెడ్డి కోటిరెడ్డి , కె. సాయి, కె. రాముగారు ,గడ్డం. రామకృష్ణ , పి. దుర్గారావు వెలేరుపాడు బీజేపీ పార్టీ నూతన మండల అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ ,ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి , కుకునూరు మండల బీజేపీ పార్టీ కోశాధికారి వాడపల్లి. లక్ష్మాచార్యులు , బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గున్నారు.

## పీసా కమిటీ సభ్యులకు పీసా చట్టం పై శిక్షణ అవగాహన సదస్సు





ప్రజాభూమి, వీ.ఆర్.పురం.

రేఖపల్లి గ్రామంలో ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి విఆర్ పురం 10 పంచాయతీల నుండి, చింతూరు మండలము చదలవాడ పంచాయతీ పెస కమిటి సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్ లకు ఏఎస్‌డీఎస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ వి గాంధీ బాబు పెస కమిటీ విధులు, భాద్యతలు గురించి వివిధ అంశాల పై గురువారం శిక్షణా అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా 1.పీసా చట్టం పరిచయం, 2.పీసా యొక్క ముఖ్య లక్షణాలు, 3.పీసా కమిటీ యొక్క అధికారాలు, 4.గ్రామసభ యొక్క పాత్ర మరియు బాధ్యతలు, 5.గ్రామసభ యొక్క అధికారాలు, 6. పీసా కమిటీ సభ్యుల పాత్ర, 7.కమిటీ సభ్యుల పరిమితులు, 8. గ్రామ పంచాయితీ మరియు పీసా కమిటీ మధ్య సంబంధం 9. రికార్డ్ కీపింగ్ %డ% డాక్యుమెంటేషన్, వంటి విషయాలపై సభ్యులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే ఎంపిక సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కృష్ణార్జున ఫౌండేషన్' అగ్ని బాధితులకు 'నిత్యవసర వస్తువులు పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



కూనవరం మండలం, వెంకటాయపాలెం గ్రామంలో ఇటీవల బల్లెం రమణయ్య 'ఇల్లు' ప్రమాదవశాత్తు' విద్యుత్ ఘాతాని'కి గురై పూర్తిగా దగ్ధ మవ్వడం వల్ల సర్వం కోల్పోయారు. బాధిత కుటుంబాన్ని " కృష్ణార్జున ఫౌండేషన్' అధ్యక్షుడు కాకునూరు కృష్ణార్జున రావు గురువారం పరామర్శించి, బాధిత కుటుంబానికి బియ్యం, కూరగాయలు, నూనె డబ్బా , బకెట్టు, చాప, దుప్పట్లు మొదలైన నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గత"12 సంవత్సరాల 'నుంచి ఎక్కడ ఏ ఆపద కలిగినా తమ వంతుగా మేము సహాయం చేసుకుంటూ వస్తున్నామని, ఇప్పుడు ఈ కుటుంబానికి కూడా మా వంతు సహాయం చేస్తున్నామని, ఇంకా ఎవరైనా 'దాతలు' ఉంటే ముందుకు వచ్చి వీరికి సాయం చేయవలసింది గా కోరుకుంటున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో సోడే రమేష్ , గోళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు విక్రమ్ కిషోరు ను కలిసి సన్మానించిన బీజేపీ నాయకులు


ప్రజాభూమి,వెలేరుపాడు



ఏలూరు జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గా చౌటపల్లి విక్రమ్ కిషోర్ రెండవసారి ఎన్నికైన సందర్భంగా వారిని మరియు రాష్ట్ర ప్రధాన కార్య దర్సులు గారపాటి. సీతారామాంజనేయులు ని గురువారం వారి కార్యాలయం లో మర్యాద పూర్వముగా కలిసి పుష్ప గుచ్చం , అయోధ్య శ్రీ బాల రాముని చిత్ర పటముతో శాలువా తో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి. ప్రసాద్, జీలుగుమల్లి మండల అధికార ప్రతినిధి కొండపల్లి. ప్రసాద్ , మండల అధ్యక్షులు గుడ్ల. రాంబాబు , మండల కార్యదర్శి పులగం. సుబ్బారెడ్డి కోటిరెడ్డి , కె. సాయి, కె. రాము ,గడ్డం. రామకృష్ణ , పి. దుర్గారావు, దొంతం. చిన్న బయన్న,వెలేరుపాడు బీజేపీ పార్టీ నూతన మండల అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ ,ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి, కుకునూరు మండల బీజేపీ పార్టీ కోశాధికారి వాడపల్లి. లక్ష్మాచార్యులు , బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గున్నారు.

## లారీ టిప్పర్ ఢీకొని ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు.

ప్రజా భూమి ముద్దనూరు





మండల పరిధిలోని గంగాధరంపల్లి సమీపంలో ఉన్న 67వ జాతీయ రహదారిలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సీఐ దస్తగిరి తెలిపిన సమాచారం మేరకు ముద్దనూరు వైపు నుండి తాడిపత్రి మీదుగా వెళ్తున్న నాప రాళ్ల లారీ, అదే సమయంలో తాడిపత్రి నుండి ముద్దనూరు పులివెందల రహదారిలో దుద్యాల సమీపంలో ఉన్న క్రషర్ దగ్గరికి బోల్డర్స్ రాళ్లు తీసుకొని వస్తున్నా టిప్పర్ ఢీకొని ఘోర ప్రమాదం జరిగింది, ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ రాంప్రసాద్ (40) అక్కడికక్కడే మృతి చెందగా ట్రిప్పర్ డ్రైవర్ కిరణ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి లారీలో ఇరుక్కున్న డ్రైవర్ మృతదేహాన్ని స్థానికుల సహాయంతో సీఐ దస్తగిరికి డ్రైవర్ గా వెళ్లిన హెూంగార్డు రంగనాయకులు మృతి చెందిన వ్యక్తిని బయటకు తీసి, తన మానవత్వాన్ని చాటుకున్నారని అక్కడ చూస్తున్న ప్రజలతో పాటు, వాహనాలు నిలిపి చూస్తున్న వాహన ప్రశంసించారు. వెంటనే మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం, తీవ్ర గాయాలైన మరో డ్రైవర్ 108 ద్వారా తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## భూ వివాదాల నేపథ్యంలో తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులు

### పోలీసుల అదుపులో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో వ్యవసాయ భూమిపై చెలరేగిన భూవివాదం కారణంగా బుట్టాయి గూడెంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికుల కథనం ప్రకారం బుట్టాయగూడెం ఆర్ఎస్ నెంబర్ 550/1లో సుమారు 5 ఎకరాల వ్యవసాయ భూమిలో ఇటీవల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కొందరు గిరిజనులు ఆక్రమించుకుని పాకలు వేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే ఈ భూమిపై తమకు అన్ని హక్కులు ఉన్నాయంటూ, కోర్టు తీర్పులు కూడా తమకే అనుకూలంగా ఉన్నాయని గిరిజనేతర రైతులు నంగినీడి పుష్పలత, కరాటం సత్యవతి కుటుంబీకులు గురువారం ఉదయం పాకలు నిర్మించుకోవడం కోసం వేసిన గుంజలను తీసి వేయడం ప్రారంభించారు. దీనితో సిపిఎం పార్టీ నాయకులు తెల్లం రామకృష్ణ, కొందరు గిరిజనులతో కలిసి వచ్చి గిరిజనేతర రైతులతో వివాదానికి దిగారు. పాకలను తొలగిస్తున్న గిరిజన రైతుల ప్రయత్నాలను అడ్డుకున్నారు. ఘర్షణ చెలరేగింది. సిపిఎం నాయకులు గిరిజనులతో కలిసి నడిరోడ్డుపై బైఠాయించారు. బుట్టాయిగూడెం కన్నాపురం రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో రంగప్రవేశం చేసిన పోలీసులు సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణను మరికొందరిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎస్సై దుర్గా మహేశ్వర రావు, ఏఎస్ఐ సోమరాజు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలం నుండి ఇరువర్గాలను చెదరగొట్టి, శాంతిభద్రతలను అదుపులోకి తీసుకువచ్చారు.



## పోలవరం నిర్వాసిత ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఎం పతాక యాత్ర

**- అమరవీరుల స్ఫూర్తితో నిర్వాసితుల సమస్యల పై ఉద్యమిస్తాం.**

**- పతాక జీపు జాతానుజయప్రదం చేసిన మండల ప్రజలకు విప్లవాభివందనాలు**

ప్రజాభూమి, వి.ఆర్.పురం





పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఈ మండలంలోని అనేక ప్రజా ఉద్యమ పోరాటాలు చేసినటువంటి అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తున్న పతాక యాత్ర సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. సిపిఎం పార్టీ 27 వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వాసితుల సమస్యలు చర్చించి భవిష్యత్తు ఉద్యమ రూపకల్పన చేయడానికి చింతూరులో ప్రారంభమైన నిర్వాసితుల పతాక యాత్రను వి. ఆర్ పురం మండలంలో జయప్రదం చేసిన ప్రజలందరికీ విప్లవ అభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 నుంచి నిర్వాసితుల సమస్యల పైన సిపిఎం పార్టీ ఎనలేని పోరాటాల నిర్వహించిందని, పోలీస్ కేసులు, జైళ్ళు సైతం ఎదుర్కొంటూ నిర్వాసితుల పక్షాన ఉద్యమాలు నడిపిందని ఆనాటి నుంచి నేటి వరకు నిర్వాసితులను ఈ పాలక ప్రభుత్వాలు అన్యాయం చేస్తూనే ఉన్నాయని అన్నారు. ఏదైతే నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాటాల నిర్వహించిన అమరవీరుల స్ఫూర్తితో నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తప్పకుండా ఉద్యమించి తీరుతామని,యాత్రను జయప్రదం చేసిన పార్టీ కార్యకర్తలకు మండల ప్రజానీకానికి విప్లవ అభినందనలు తెలియజేస్తూ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూ పోరాటాల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలి.

### గిరిజన నాయకుడు తెల్లం వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



బుట్టాయగూడెం మండలంలో భూ పోరాటాల పేరుతో శాంతిభద్రతలకు విఘాతాలను కలిగిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని గిరిజన నాయకుడు తెల్లం వెంకటేశ్వరరావు కోరారు. బుట్టాయగూడెంలో భూ వివాదాల నేపథ్యంలో గురువారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బుట్టాయగూడెంకు చెందిన గిరిజనేతర రైతులు నంగినీడి పుష్పలత, కరాటం సత్యవతి కుటుంబీకులు కరాటం సునీల్, కరాటం సతీష్ ఆధ్వర్యంలో గిరిజనేతరులు, గిరిజనులు, తదితరులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకుడు తెల్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం పార్టీని అడ్డం పెట్టుకొని తెల్లం రామకృష్ణ బుట్టాయిగూడెం మండలంలో , అతని సోదరుడు జీలుగుమిల్లి మండలంలో అరాచక భూ పోరాటాలను తీవ్రంగా ఖండించారు. అమాయక గిరిజనులకు లేనిపోని ఆశలు చూపించి, సిపిఎం పార్టీ జెండా చేతిలో పెట్టి గిరిజనేతరులపై చేస్తున్న స్వార్థ పూరిత పోరాటాలపై మండిపడ్డారు. స్థానికంగా గిరిజనులు, గిరిజనేతరులు సామరస్యంగా, సోదరభావంతో జీవనం గడుపుతున్నప్పటికీ వారి మధ్య భూ వివాదాలను రెచ్చగొట్టి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాకుండా, గిరిజనేతరులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తమ స్వార్థ ప్రయోజనాలు తీర్చలేదని కారణంగానే జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగార నిర్మాణాన్ని అడ్డుకున్నారని ఆరోపించారు. దీనివలన వేలాదిమంది గిరిజనుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనేతర భూస్వాములు ఇక్కడ ఉదారంగా ఇచ్చిన భూములలోనే అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రి భవనాలు నిర్మించారన్న సంగతి గుర్తు చేశారు. గిరిజనేతర భూస్వాములు చేసిన, చేస్తున్న ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఉటంకించారు. గిరిజనేతర రైతు కరాటం సునీల్ మాట్లాడుతూ గిరిజన గిరిజనేతరుల మధ్య సత్సంబంధాలు దెబ్బతీసే విధంగా సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గిరిజన ఇతరులు కట్టుకుంటున్న ఇళ్లను, ఇతర నిర్మాణాలను అడ్డుకుంటున్నారని, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా ఈ ప్రాంతంలో గిరిజన గిరిజనేతరులు ఒక తల్లి బిడ్డల్లాగా కలిసిమెలిసి జీవిస్తున్నామని, స్వార్థ ప్రయోజనాల కోసం సోదరులాంటి గిరిజన గిరినేతరుల మధ్య చిచ్చు పెట్టడానికే ప్రజాసంఘాలను అడ్డం పెట్టుకుని కొందరు చెలరేగిపోతున్నారని మండిపడ్డారు. తనపై గురువారం సిపిఎం మండల కార్యదర్శి తలం రామకృష్ణ చేసిన దాడిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, చట్టాన్ని కొందరు స్వార్థపరులు తమ చేతుల్లోకి తీసుకోవడం అమానుషమన్నారు. భూముల హక్కుల విషయంలో న్యాయస్థానాల తీర్పులను పరిగణన లోకి తీసుకోకుండా, పోరాటాల పేరుతో గిరిజన ఇతర రైతులను ఇబ్బందులకు గురి చేయడంపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద కొంతసేపు నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెలగల శ్రీనివాస్, జనసేన నేతలు తీగల గోపాలకృష్ణ, ఏలేటి ఏడుకొండలు,ఉందుర్తి రాజు, ఉందుర్తి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి చూపు విషయంలో ప్రజలంతా శ్రద్ధ వహించండి

### కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



నగర ప్రజలు కంటి చూపు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం లో భాగంగా ఆర్.ఎస్ హాస్పిటల్, రే ఆప్టిక్స్ సంయుక్త నిర్వహణలో, కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కొండయ్యపాలెం శారదమ్మ ఆలయం వద్ద గల నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గురువారం సాయంత్రం కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన పరిశీలించారు. ఈ శిబిరంలో నగరపాలక పారిశుద్ధ్య, ఇతర సిబ్బందికి సంపూర్ణ కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎవరికైనా శస్త్ర చికిత్స అవసరమైతే వారికి వైద్యం అందించేలా ఏర్పాట్లు చేశారు. అవసరమైన వారికి సబ్సిడీపై కళ్లజోళ్ళు అందించారు. సుమారు 132 మంది ఈ వైద్య పరీక్షల్లో తమ కళ్లను పరీక్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఓ డాక్టర్ పృథ్వీచరణ్, రే ఆప్టిక్స్ మేనేజర్ రవికిశోర్, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం

### గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నవిజన్ క్లబ్ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం లోని వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక నెహ్రు బజార్ లో రాచపూడి పుల్లయ్య భవనం నందు మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిస్టిక్ గవర్నర్ వాసవియన్ గోల్డెన్ స్టార్ గంగిశెట్టి కిరణ్ కుమార్, క్యాబినెట్ సెక్రటరీ సూరే సురేంద్ర,రీజియన్ చెర్మన్ నారాయణ, వెంకటేశ్వర్లు

క్లబ్ ప్రెసిడెంట్ లింగం పూర్ణ చంద్రావు, క్లబ్ ట్రెజరర్ దార సుబ్బారావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్పోల్లేపల్లిలక్ష్మినారాయణ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగురి వెంకటేశ్వర్లు, మరి కొంతమంది వాసవియనలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది.

ప్రజాభూమి
కాకినాడ

## ప్రజా భూమి క్యాలెండర్ ఆవిష్కరించిన పిఠాపురం పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ అలీషా




ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం
కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ విశ్వ విజ్ఞాన విజ్ఞ ఆత్మీయత నవమి పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా చిత్రాడ రైల్వే ఫైబర్ బ్రిడ్జి పక్కన ఉన్నకొత్త ఆశ్రమ ప్రాంగణంలో ప్రజా భూమి క్యాలెండర్ ఆవిష్కరించిన గురువర్యులు డాక్టర్ ఉమర్ అలీషా మాట్లాడుతూ ప్రతినిత్యం వార్తల్లో శేఖరంలో నిమగ్నమై ప్రతినిత్యం ప్రజల కోసం పోరాడుతూ ప్రజా సమస్యల కోసం వార్తలను స్వీకరించి వార్తను ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడంలో ప్రజా భూమి రిపోర్టర్లు ముందుండి సమస్యలు పరిష్కరిస్తారని ప్రజా భూమి యాజమాన్యానికి ప్రజా భూమి రిపోర్టర్ కి ధన్యవాదాలు తెలియజేసి ముందు ముందు ఇంకా పెద్ద ప్రజాభూమి సమస్త కావాలని ఆశీర్వాదాలు తెలియజేస్తున్నామని పిఠాపురం నవమి పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు.

## గాంధీజీ 77వ వర్ధంతి సంధ్భంగా ఘన నివాళి అర్పించిన గోకివాడ గ్రామ ప్రజలు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం
కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ పిఠాపురం మండలం గోకివాడ గ్రామంలో జాతిపిత అయినటువంటి మహాత్మ గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళి ఎప్పుడంటే గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యంగా గాంధీజీ కలలు కన్నారు. ఆయన కన్న కలలు నెరవేరాలంటే దేశానికి వెన్నెముక ఐనటువంటి యువతను కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉందని ఆయన ఒకప్పుడు “కల్లుమానండోయ్ కళ్ళు తెరవండోయ్” అనే ఉద్యమం మొదలుపెట్టారు. ప్రజలను పరిపాలించండి కానీ ప్రజలచేత మద్యం తాగించొద్దు, మద్యాన్ని ఆదాయ వనరుగా చూడొద్దని మద్యం మాదక ద్రవ్యాలు లేని ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని గాంధీజీ మద్యం మాదక ద్రవ్యాలు లేని దేశం గా ఆయన కలలు కన్నారు ఆ కలలు నెరవేర్చాలని ఈ వర్ధంతి సందర్భంగా మద్యం మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరాట నాయకుల తరుపున మేము డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో మద్యం మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరాట జిల్లా నాయకులు వేమగిరి. తలుపులయ్య,చెల్లూరి సూర్యకుమారి, వేమగిరి మరియమ్మ, వేమగిరి చిన్నారి, చెల్లూరి ప్రేమలత, వేమగిరి గౌరి, వేమగిరి రాజేంద్ర కుమార్, వేమగిరి భవాని, వేమగిరి మరియ, వేమగిరి పాప తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చియ్యపేట్లో సిలెండర్ పేలి ఇళ్ళు దగ్ధం.... ఎమ్మెల్యే ఆర్థిక సాయం

### బాదిత కుటుంబానికి యనమల నాగేశ్వర్రావు పరామర్శ



ప్రజా భూమి తుని
తొండంగి మండలం బుచ్చయ్య పేటలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అంబుజాలకు సింహాచలం ఇంట్లో గ్యాస్ సిలిండర్ అకస్మాత్తుగా పేలింది. ఈ పేలుడుకు మంటలు వ్యాపించి ఆ ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటనలో గృహిణి సింహాచలం గాయపడింది. సమాచారం తెలిసిన వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక నాయకులను ప్రభుత్వ యనమల దివ్య ఆదేశించారు. తక్షణ సహాయం కింద పదివేలు ఆర్థిక సాయం అందజేసిన ఆమె ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందజేయాలని అధికారులను ఆదేశించారు.ప్రమాదం తెలిసిన వెంటనే సీనియర్ నేత యనమల నాగేశ్వర్రావు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు

## కేంద్ర మంత్రులను కలిసిన బిజెపి టౌన్ అధ్యక్షులు శ్రీ నివాస్....!



ప్రజాభూమి, రామచంద్రపురం.
రామచంద్రపురం బిజెపి టౌన్ అధ్యక్షులు దునే శ్రీనివాస్ కేంద్ర మంత్రులను గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు రూ. 11,440 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజి ప్రకటించిన నేపథ్యంలో తొలిసారి విశాఖపట్నం ప్లాంట్‌ను సందర్శిస్తున్న కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి , సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ లను శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం శ్రీనివాసు స్దానికంగా నిర్వహించిన బారీ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారతీయ కాపు సేవాసమితి సంఘ సభ్యుల మంచిని శెట్టి ప్రసన్నకుమార్ కు ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం
కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం జనసేన వీర మహిళ భారతీయ కాపుసేవాసమితి కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు బొలిశెట్ట వెంకటలక్ష్మి, భారతీయ కాపు సేవాసమితి కాకినాడ జిల్లా అధ్యక్షులు అడబాల చక్రధర్,సంఘ సభ్యులకు కాకినాడ న్యూరో హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న మంచిని శెట్టి ప్రసన్నకుమార్ కు సంఘం చేసిన సహాయార్థ సొమ్మును సదరు మంచినశెట్టి ప్రసన్నకుమార్ భార్యకు అందజేయడం జరిగింది.ఈ సహాయార్థ కార్యక్రమంలో పాల్గొని ధన సహాయం చేసిన దాతలు అందరికీ సహాయం పొందిన మంచినశెట్టి ప్రశాంత్ కుమార్ తరుపున ధన్యవాదములు తెలిపారు.సదరు మంచిని శెట్టి సునీల్ కుమార్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడినదని ఆయన భార్య అయిన శ్రీ లక్ష్మి తెలియజేసారు

## నేరాల కట్టడికి సమర్ధవంతంగా పనిచేయాలి :కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ
జిల్లాలో నేరాల కట్టడికి పోలీసు అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశించారు. జిల్లా నేర సమీక్ష సమావేశం మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఫిర్యాదులపై వేగంవంతంగా స్పందించాలన్నారు.ముఖ్య పోలీసు అధికారుల ఫోన్ నంబర్లు బహిరంగ ప్రదేశాల్లో, అన్ని విద్యా, వైద్య, ఇతర కార్యాలయముల వద్ద ప్రదర్శించాలన్నారు.అన్ని వ్యాపార, విద్యా, వైద్య, ప్రార్ధన, బహిరంగ స్థలాల్లో విధిగా సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కనీసం 20 రోజులు డేటా నిల్వ ఉండేలా చూడాలన్నారు. కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మైనర్లు, మహిళల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లాంగ్ పెండింగ్, గ్రేవ్, కేసులపై దృష్టి సారించాలన్నారు. రౌడీషీటర్లుసస్పెక్టులు, పాత నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.దొంగతనం కేసులపైసబ్ డివిజన్ల వారీగా పోలీసు బృందాలను ఏర్పాటు చేసి కేసులను చేధించాలన్నారు.దొంగతనం జరిగిన కేసులలో రికవరీ శాతం పెంచి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరిగితే ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరిం చారు. డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడంలో మరిన్ని చర్యలు చేపట్టాలి అన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసుస్టేషన్ల పరిధులలో రహదారి భద్రతా నియమాల బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులు , వేగ నియంత్రకాలు, జిగ్ జాగ్ సూచికలు,స్టాప్ బోర్డ్సు ఏర్పాటు చేయాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి చర్యలు తీసుకోలన్నారు. సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రస్తుతం హెూల్డ్ అయినటువంటి డబ్బులను అర్హులైన బాధితులకు అందజేసే విధంగా సరియిన చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎం.జె.వి భాస్కరరావు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీనివాసరావు,ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం ఎస్.డి.పి.ఓ శ్రీహరి రాజు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికారులు,డీసీఆర్బీ,ఐటీ కోర్, సిఐలు మరియు ఎస్సై లు హాజరయ్యారు.

## డాక్టర్ ఉమర్ ఆలీషా మాతృమూర్తి జెహర్ బేగం ఏడవవర్ధంతి

### పిఠాపురం గవర్నమెంట్ హాస్పటల్ పేషెంట్లకు పళ్ళు రొట్లు అందించిన పీఠాధిపతులు డాక్టర్. ఉమర్ అలీషా





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం
కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గ పిఠాపురం పట్నంలో బుధవారం పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమి పీఠాధిపతి డా, ఉమర్ ఆలీషా మాతృ మూర్తి జేహర భేగం 7వ వర్ధంతి సంద్భంగా అజిమా జహారమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు మరియు రొట్టెలు పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా, అజిమా జహారమ్మ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మద్ ఆలీషా వారి సోదరులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా సుద్గరు డా ఉమర్ ఆలీషా మాట్లాడుతూ మాతృమూర్తి జహెరాబేగం అమ్మ 7వ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులకు పళ్ళు. పాలు, రొట్టెలు, దుప్పట్లు పంచటం జరిగింది. అనారోగ్యంతో ఉన్న వారికి సహాయంచేస్తే భగవంతునికి సేవచేసినట్లు అవుతుంది అన్నారు. ఇక్కడ ఉన్న రోగులందరికీ కూడా ఈ స్పూర్తిని తీసుకొని మిగిలిన వారు కూడా సహాయం చేస్తే భగవంతుని ఆశీస్సులు పొందవచ్చు అని అన్నారు.అజిమా జహారమ్మ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మద్ ఆలీషా మాట్లాడుతూ మా అమ్మ మా మధ్య లేకపోయినా ఎప్పుడూ మా ఆలోచనల్లో వుంటారు ఆమె చేసిన అన్న దానం, వస్త్ర దానం మరెన్నో సేవా కార్యక్రమాలు చేశారు వాటిని కొనసాగిస్తూ అమ్మ అభౌతికంగా మన మధ్యే వున్నారు అనే విధంగా అజీమా జహారమ్మ సేవా సంస్థ ద్వారా ఆమె ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మందికి, కాకినాడ ఉమా మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగులకు మరియు శ్రావణి వృద్ధ ఆశ్రమంలో పాలు, పళ్ళు మరియు రొట్టెలు పంపిణీ చేయటం జరిగింది అని అన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ పల్లీ సుజాత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బ్రతికి ఉన్న తల్లి తండ్రులనే వృద్ధ ఆశ్రమాల్లో వేస్తున్నారు అలాంటిది ఈరోజు వారి తల్లి వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు అంతే కాకుండా మేము అడగగానే మినరల్ వాటర్ ప్లాంట్ ఇవ్వటం జరిగింది ప్రతీ ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రయాణం చేయాలని కోరుకుంటూ వారి సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని అన్నారుఈ కార్యక్రమం లో వారి కుటుంబ సభ్యులు హుసైన్ షా, ఖలీల్ షా, బాదుషా, ఆసుపత్రి సిబ్బంది, పీఠం సభ్యులు రేఖా ప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్ పదో వార్డుఅల్లవరపు నగేష్, సాన బోయిన కృష్ణ కుమార్, పెదపూడి చంటి పాల్గొన్నారు.

## చిన్న శంకర్ల పూడిలో రామలక్ష్మలకు ఘనంగా జన్మదినోత్సవం








ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు
ప్రత్తిపాడు మండలం చిన్న శంకర్ల పూడి గ్రామంలో రామలక్ష్మణుల జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు.. 10 కేజీల కేక్ కట్ చేసి, వందల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు.రామలక్ష్మణులు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు జీవించాలని గ్రామస్తులంతా రామలక్ష్మణులని దీవించారు.

**ఇంతకీ ఎవరూ ఈ రామ లక్ష్మణులు అనుకుంటున్నారా....?**

ప్రత్తిపాడు మండలం చిన్న శంకర్ల పూడి గ్రామానికి చెందిన మిరియాల వెంకటేష్ అనే రైతు కి చెందిన ఆవు ఏడాది కిందట ఒకే ఈతలో రెండు గిత్తలకు జన్మనిచ్చింది.ఎంతో అపురూపంగా ఉన్న ఆ కవల గిత్తలను చూడ్డానికి చుట్టుపక్కల ప్రాంతాల వారు రావడంతో, ఆ రైతు ఆనందానికి అవధులు లేవు.కవల గిత్తలకు రామలక్ష్మణులు అని నామకరణం చేసి వాటిని సొంత బిడ్డల్లా పెంచుకుంటున్నారు.అవి జన్మించినటికీ ఏడాది కావడంతో గ్రామస్తులు అందరి సమక్షంలో వాటి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించాలని వెంకటేష్ కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.పుట్టినరోజు వేడుకలకి గ్రామస్తులందరికీ ఆహ్వానం పంపి, భోజనాలు ఏర్పాటు చేశారు.గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేసి రామలక్ష్మణులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పశు వులను కుటుంబ సభ్యులుగా ప్రేమిస్తున్న వెంకటేష్ కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఎ.ఐ.సి.సి.టి.యు 11 వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలోఏలేశ్వరంలో ప్రచార ర్యాలీ




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం
2025 ఫిబ్రవరి 24 నుండి 26 వరకు ఢిల్లీలో జరుగు “ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఎ.ఐ.సి.సి.టి.యు)” 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని వివిధ రంగాల కార్మికులు మండల కేంద్రమైన ఏలేశ్వరంలో ప్రచార ర్యాలీని గురువారం నిర్వ హించారు.ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బి.జె.పి మోడీ ప్రభుత్వం ఆర్.ఎస్.ఎస్ ఎజెండాను అమలు చేస్తూ భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యం పై దాడిని తీవ్రతరం చేసిందని, భారత రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో మార్చే ప్రయత్నం జరుగుతుందని, రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని రద్దుచేస్తూ ప్రజాస్వామ్యంపై అప్రకటిత ఎమర్జెన్సీని మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ అనుకూలంగా 4 లేబర్ కోడ్లు తెచ్చిందని తక్షణం లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల అమలకై తీవ్రంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల కార్మికులకు ఆరోగ్య భీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం హక్కుల్ని కాలరాస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని వాటిని రద్దు చేసి మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు భారంగా మారిన నూతన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసధరలు పెరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, 600/- కనీస వేతనం ఇవ్వాలని, ఈ పథకాన్ని పట్టణ ప్రాంతాలు కూడా వర్తింప చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, జాబ్ కార్డులు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2025 ఫిబ్రవరి 24 నుండి 26 వరకు ఢిల్లీలో జరిగే ఏ.ఐ.సి.సి.టి.యు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎ.ఐ.సి. సి.టి.యు రాష్ట్ర నాయకులు గొడుగు సత్యనారాయణ, సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు, జిల్లా కమిటీ సభ్యులు జగ్గంపూడి రాజబాబు, ఏ.ఐ.సి.సి.టి.యు జిల్లా నాయకులు నీరుకొండ నాగేశ్వరరావు, నాగులపల్లి అచ్చారావు, మహిళా సంఘం నాయకులు కిలాడి నాగమణి, అంకిరెడ్డి రత్నం, ఆటో, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్లో వివిధ నేరాలలో పట్టుబడిన 18 వాహనాలకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వేలంపాట






ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం
కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం కాకినాడ డిప్యూటీ కమిషనర్ వై.చైతన్య మురళీ ఉత్తర్వులు మేరకు ఎక్సైజ్ సూపర్డెంట్ కృష్ణ కుమారీ ఆదేశానుసారం జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ జయమోనిక ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ అండ్ ఎక్సేంజ్ డిపార్ట్మెంట్ లో వివిధ నేరాలు పట్టుబడిన 18 వాహనాలకు వేలంపాట నిర్వహించమని, ఆయా వాహనాలు కార్లు 2, ఆటోలు 3, ద్విచక్ర వాహనాలు 13, వాహనాలను వేలంపాట నిర్వహించడం జరిగిందని ఈ 18 వాహనాలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిర్ణయించిన ధరలపై హెచ్చు ధర పెట్టీ వేలంపాట వేయడం జరిగిందని తెలిపారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ పిఠాపురం నియోజవర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో గల మూడు మండలాల్లోనూ గవర్మెంట్ బ్రాంది షాపులందు 2024 నుండి 2026 సంవత్సరాలకు గాను మూడు మండలాల్లోనూ నాలుగు మద్యం దుకాణాలు శెట్టిబలిజ కమ్యూనిటీకి 10% రిజర్వేషన్ ప్రకారం అందజేయడం జరిగిందని, అందులో పిఠాపురం మున్సిపాలిటీలో శెట్టిబలిజ కులస్తులకు ఒక్కటి, పిఠాపురం రూరల్ గౌడ కులస్తులకు ఒకటి, గొల్లప్రోలు రూరల్ శెట్టిబలిజ కులస్తులకు ఒక్కటి, యు.కొత్తపల్లి మండలం శెట్టిబలిజ కులస్తులకు ఒక్కటి వెలసి నాలుగు షాపులు కూడా ఏలాట్ చేయడం జరిగిందని అన్నారు.ఈ గీత వృత్తి అనగా గౌడ లేదా శెట్టిబలిజ కులస్తులు మాత్రమే టెండర్స్ వేయడానికి అర్హులని వారు తాసిల్దార్ నందు సదురు కులానికి చెందిన సర్టిఫికెట్లు తీసుకుని వచ్చి టెండర్లు దాఖలు చేయవచ్చు అని 05-02-2025 సాయంత్రం 5 గంటల వరకు పిఠాపురం ఎక్సైంజ్ స్టేషన్ నందు తీసుకొనడును. అలాగ్ 07-02-2025 తారీకున ఉదయం 10 గంటలకు కాకినాడ కలెక్టరేట్లో వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైంజ్ సీఐ శివరామ రాజు,ఎస్సై విజయ్ కుమార్,ఎక్సైంజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు,టాబ్లెట్లు పంపిణీ చేసిన బిజెపి పట్టణ అధ్యక్షుడు పాదర్తి..

ప్రజాభూమి మార్కాపురం.



మార్కాపురం సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దేవుడు ఒక్కరే అనే నినాదంతో మానవసేవే-మాధవ సేవగా భావించి నిరుపేద పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మనం ఖర్చు పెట్టే ప్రతి రూపాయి పేదవాడి చెంతకు చేరాలనే ఆశయంతో ముందుకు సాగుతున్నటువంటి తరుణంలో భాగంగా నేడు ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం లోని నాగులవరం రోడ్ లో నివాసం ఉంటున్న మౌలాలి అనే ఆమె కి యాక్సిడెంట్ అయి గత కొన్ని నెలలుగా పింఛన్ మీదే ఆధారపడుతూ ప్రస్తుతం ఏ పని చేసుకోలేక,వారి కుటుంబ పరిస్థితి ఆర్థికంగా ఇబ్బందులతో సతమతమవుతున్న తరుణంలో సహాయం చేసేవారు లేక దాతల సహాయం కోరగా ఎల్లంపల్లి సుబ్బారావు వెంటనే స్పందించి ఈ విషయాన్ని పట్టణ బిజెపి అధ్యక్షుడు చెప్పగా స్పందించిన ఆయన బిజెపి పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు ఆర్థిక సహకారంతో మౌలాలి కి నిత్యవసర సరుకులు టాబ్లెట్స్ అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా ఈ సేవా కార్యక్రమం చేయడం జరిగిందని,రాబోయే రోజుల్లో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎవరికైనా ఏ సాయం కావాలన్నా నన్నుసంప్రదించవచ్చని ఆయన అన్నారు .ఈకార్యక్రమంలో హిమాలయాలు గురువు మరియు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గురువు రుద్రగుప్తాపాదాచార్యులు మరియు బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొంతల కృష్ణ హెూంగార్డు కాశయ్యఎలిశెట్టి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు..

## నెహ్రూ యువ కేంద్రం స్పోర్ట్స్ మీట్ లో జార్జి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో లో గల నెహ్రూ యువకేంద్రం స్పోర్ట్స్ మీట్.లో ప్రతిభ కనుపరచారు. బుధవారం బాయ్స్ హైస్కూల్ మైదానంలో జరిగిన కబడి మరియు వాలీబాల్ పోటీల లో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు అని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు తెలియజేసారు. ఈ సందర్భంగా విజేతలు కబడి కెప్టెన్ హేమంత్, శివ వాలీబాల్ కెప్టెన్ సంతోష్, సూర్య, టీం సభ్యులను మరియు ఫిజికల్ డైరెక్టర్ల జయరావు విక్రమ్ లను కళాశాల సాంకేతిక సలహదారు మరియు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు,అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వైద్య సేవ జాయింట్ ఏ ఏవో గా డాక్టర్ సి.ఎస్ మూర్తి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణవాసి, వాణిజ్య పన్నుల శాఖలో అధికారి అయిన డాక్టర్ సి.ఎస్.ఆర్ మూర్తి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ మంగళగిరి నందు జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అడ్మినిస్ట్రేషన్ గా నియామకం అయ్యారు ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ మరియు ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ వారి ఉత్తర్వుల మేరకు వాణిజ్య పన్నుల శాఖ నుండి రిలీవ్ అయ్యి గురువారం ఉదయం మంగళగిరి నందు ఎన్ టి ర్ వైద్య సేవ ట్రస్ట్ లో భాద్యతలు స్వీకరించినారు ఇది వరలో ఆయన జడ్జి జ్యూడిషియల్ ప్రివ్యూ గుంటూరు వారి కార్యదర్శిగా పనిచేసినారు.

## విద్యార్థులకు ప్రభుత్వ ట్రావెలింగ్ ఎస్కార్ట్,అలవెన్స్ లు అందజేత..

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పెద్దారవీడు మండల పరిధిలోని ఓబు లక్కల పల్లి గ్రామం లోని పీఎం జడ్పీహెచ్ఎస్ స్కూల్లోని విద్యార్థిని,విద్యార్థులకు ప్రభుత్వం ట్రావెలింగ్,ఎస్కార్ట్ అలవెన్సులు కింద విడుదలైన పత్రాలను ప్రధానోపాధ్యాయులు ఎమ్. కోటేశ్వరరావు, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు చెరుకూరి గోవర్ధన్ చేతుల మీదుగా గురువారంనవిద్యార్థిని,విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎమ్. కోటేశ్వరరావు,స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు చెరుకురు గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ట్రావెలింగ్ మరియు ఎస్కార్ట్ అలవెన్సుల కింద 13 మంది విద్యార్థిని,విద్యార్థులకు మూడు వేల రూపాయల చొప్పున 39,000 ప్రభుత్వం నుండి విడుదలయ్యాయనితెలిపారు.విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో రకాల అవకాశాలను కల్పిస్తుందని,వాటినిసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు దుగ్గెంపూడిరమణారెడ్డి, ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా గాంధీజీ 77వవర్ధంతి వేడుకలు

### గాంధీజీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన వైకాపా నాయకులు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న గాంధీ విగ్రహానికి ఆయన 77వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ చైర్మన్ రసూల్, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, లు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస బాపూజీ నమ్మిన సిద్ధాంతాలు అన్నారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటివి బాపూజీ పోరాట ఆయుధాలు. కుల వివక్ష, మత విద్వేషాలకు ఎదురునిలిచి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు మన మహాత్మ గాంధీజీ అన్నారు. గాంధీ ఆశయాలు, ఆలోచనలు ప్రపంచమంతా శాంతి, సౌభ్రాతృత్వానికి మార్గదర్శకం అన్నారు. భారత ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహాత్మా గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలలో అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, నూరుల్లా, ఖాదర్ భాషా, అంబక పల్లె బాలుడు, బాలిరెడ్డి, తదితరు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘం నాయకులు

### - జీవోలో ఉన్న అభ్యంతరాలను మార్చాలని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

ప్రజాభూమి మార్కాపురం.



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామిలో భాగంగా కల్లుగీత కులాలకి 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం 27/1/25 న 10 శాతం మద్యం దుకాణాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది.ఫీజులో కూడా 50% రాయితీ కల్పించడంతో గౌడ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి మార్కాపురం గౌడ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఈ నోటిఫికేషన్ లో కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని బుధవారంలో సబ్ కలెక్టర్ సాహధిత్ వెంకట త్రివినాక్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆ నోటిఫికేషన్లో మాకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయి. గౌడ్,గౌడ , గౌండ్ల , గముల్లా ఇలా నాలుగు రకాలుగా విభజిస్తూ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది.జీవో నెంబర్ 16 19/7/97 జీవో ప్రకారము ప్రకాశము జిల్లా,నెల్లూరు జిల్లా, కృష్ణ జిల్లా,గుంటూరు జిల్లా మరియు పశ్చిమగోదావరి జిల్లాల కల్లుగీత కులాలైనటువంటి గౌడు,గౌడ, గౌండ్ల, గముల్లా ఇవన్నీ కూడా గౌడ్ గా పరిగణించాలని ఆ జీవో చెప్తున్నదని ఇవన్నీ పక్కనపడేసి ఈ ప్రాంత కల్లుగీత కులాలని ఇలా రకరకాలుగా విభజించి గందరగోళానికి గురి చేస్తున్నాడని తెలిపారు.ఈ విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అందుకని వారు స్పందించి ఒక సప్లిమెంటరీ సర్టిఫికెట్ తీసుకోవచ్చని జీవో జారీ చేశారు.1971 వరకు ఈ పశ్చిమ ప్రకాశం మార్కాపురం, గిద్దలూరు,ఎర్రగొండపాలెం, కర్నూలు జిల్లాలో ఉండడం వలన అప్పట్లో కొంతమంది సర్టిఫికెట్ లో ఈడిగా అని కూడా పెట్టుకునేవాళ్ళు. అంతేకానీ ఇక్కడ ఉన్నది మొత్తం కూడా అందరూ గౌడులే కాకపోతే వాడుక భాషలో గౌండ్ల,గముల్లా మరియు గౌడ ఇలా రకరకాలుగా పిలిచేవారు. కావున మా యందు దయవుంచి మీ పరిధిలో ఉన్న మండల రెవెన్యూ అధికారులకు ఈ కల్లుగీత కులాల వారికి కావలసినటువంటి ఈ ఐదు రకాల కులాల పేరు మీద సప్లిమెంటరీ సర్టిఫికెట్ జారీ చేయమని ఆదేశాలు ఇవ్వాల్సినదిగా కోరుచున్నామని తెలిపారు.

## పశు వైద్య శిబిరాలకు విశేష స్పందన

ప్రజాభూమి, రామచంద్రపురం






రామచంద్రపురం మండలం సి.కె. పల్లి పంచాయతీ చిట్టత్తూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమం కోసం ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించి పశువులకు సంబంధించిన గర్భకోస వ్యాధులు, గాలి అమ్మోరు, లెగ దూడల పోషణ, గర్భాధారణ సంబంధించిన వ్యాధులకు పరీక్షలు చేసి టీకాలు వేసి , ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువులపై ఉండే పిడుదులు, ఈగలకు మందులు పిచికారి చేశారు. పశువులలో వచ్చే వ్యాధులపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ హెచ్ ఓ డాక్టర్ జై కిషోర్, ఎల్ ఎస్ ఏ జనార్ధన్ వర్మ, పశుసంవర్ధక సహాయకులు తారకరామ సిద్దు, బాలచంద్ర , గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు

## నేడు వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మెయిన్ బజార్ లోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం (అమ్మవారిశాల)లో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహిస్తున్నామని సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వాసవీ సుప్రభాతం, విఘ్నేశ్వర పూజ, పుణ్యహవాచనం, రుత్విగ్వరణం, పంచగవ్యం, ప్రధాన కలశ స్థాపనం, సప్తశతి పారాయణం, గణపతి హెూమం, నవగ్రహ హెూమం, రుద్ర హెూమం, చండీ హెూమం, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పూర్ణాహుతి, అమ్మవారికి పంచామృత అభిషేకం, మంగళ హారతులు, మంత్ర పుష్పం, ప్రసాద వినియోగం, సాయంత్రం పుష్పాభిషేకం, కన్యక పూజ, లక్ష కుంకుమార్చన నిర్వహిస్తున్నామని వివరించారు

## జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక బృందం తనిఖీ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైజాగ్ పాపులేషన్ రిసెర్చ్ సెంటర్ ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై నేషనల్ హెల్త్ మిషన్ ప్రత్యేక పరిశీలన కార్యక్రమం చేపట్టింది. జిల్లా ఆసుపత్రిని డాక్టర్ రమణ, శ్రీనివాస్ బృందం సందర్శించి, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఇక్కడ అందిస్తున్న ఆరోగ్య సేవలు, ఆస్పత్రిలో ఎక్విప్మెంట్ కొరతలు ఏమైనా ఉన్నాయా, ఆసుపత్రి సేవలు జాతీయ ఆరోగ్య పోర్టల్ లో నమోదు అవుతున్నాయా లేదా అన్న దానిని పరిశీలించినట్లు పరిశీలన బృందం తెలిపింది.



## పశువైద్య కళాశాలలో రక్తదానం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్య కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్, శ్రీనివాస ప్రసాద్ రక్తదానం చేసిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. మూగజీవులకు సేవ చేయడంతో పాటు, రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలవడం ఆనందకరమన్నారు. కళాశాలలో దాదాపు 115 యూనిట్ల రక్తదానం జరిగిందని, 1 యూనిట్ తో ముగ్గురి ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని వివరించారు. శిబిరానికి కృషి చేసినటువంటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇందిరా,ఇతర సిబ్బంది కళ్యాణిలను అభినందించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందిర, డాక్టర్ చరిత డాక్టర్ రాజ్ కిషోర్, డాక్టర్ శ్రీవాణి, ప్రశాంత్ ,రాయల్ రెడ్డి ,అశోక్, కళ్యాణి, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా దుప్పట్లు పంపిణీ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:




మహాత్మా గాంధీ 77 వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ వారు ఆర్యవైశ్య వృద్ధాశ్రమం వద్ద గురువారం దివ్యాంగులకు, కుష్టి వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, అన్న ప్రసాదం అందజేశారు. లయన్స్ క్లబ్ గవర్నర్ రామచంద్ర ప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం లయన్స్ క్లబ్ ద్వారా 220 దేశాలలో సంస్థ తరఫున శివ కార్యక్రమాల నడుస్తున్నాయని, లయన్స్ క్లబ్ సభ్యులు కొన్ని లక్షల మంది సేవా కార్యక్రమంలో ముందు ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి కృష్ణమూర్తి, జూటూరు పద్మనాభయ్య, బిజెపి సీనియర్ నాయకుడు చలపతిరావు, సెక్రటరీ అశోక్ కుమార్, బి రామలింగేశ్వర రావు, జిల్లా ప్రెసిడెంట్ . నూర్ భాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ నిజాయితీ- అభినందించిన టూ టౌన్ సీఐ యుగంధర్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

స్థానిక ఆచారి కాలనీకి చెందిన పోచిమరెడ్డి స్వరూప అనే మహిళ స్థానిక వివేకానంద క్లాత్ మార్కెట్ లోని వినాయక శారీస్ సెంటర్లో పని చేస్తుంది. బుధవారం సాయంత్రం పని ముగించుకొని ఇంటికి వెళ్ళడానికి వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఆటో ఎక్కి కాలవకట్ట మల్లెల్లమ్మ గుడి దగ్గర ఆటో దిగినది. ఆటోడ్రైవర్ షేక్ నజీర్ భాష, రాత్రి శ్రీనివాసనగర్ లోని తన ఇంటికి వెళ్ళాక తన ఆటోలో ఒక చిన్న బాక్స్ నందు సుమారు మూడు తులాలకు పైగా ఉన్న బంగారు తాళిబొట్టు చైను గుర్తించి, తన ఆటోలో ఎవరో మార్చి పోయి ఉంటారని ఈ దినం ఉదయం టూ టౌన్ సిఐ యుగంధర్ ని సంప్రదించగా సీఐ తన సిబ్బంది సహాయంతో సదరు బంగారు తాళిబొట్టు చైను మర్చిపోయిన మహిళను పోచిమరెడ్డి స్వరూపగా గుర్తించి ఆమెకు బంగారు చైను అప్పగించారు. సుమారు రెండున్నర లక్షల విలువైన బంగారు చైన్ తిరిగి అప్పగించిన ఆటోడ్రైవర్ షేక్ నజీర్ భాష నిజాయితీని టూ టౌన్ సీఐ యుగంధర్ మరియు స్థానికులు అభినందించారు. గురువారం సీఐ ఆటోడ్రైవర్ ను శాలువా కప్పి సత్కరించారు.



## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మాతృమూర్తి మృతి

### వైసిపి నాయకుల ఘన నివాళి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అమ్మ రాచమల్లు మునిరత్నమ్మ గురువారం మృతి చెందారు. కాగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో మరణించిన ఆమె మృతదేహాన్ని హైదరాబాద్ నుండి గురువారం సాయంత్రం ప్రొద్దుటూరు లోని మాజీ ఎమ్మెల్యే నివాసానికి చేర్చారు. దీంతో ప్రొద్దుటూరు వైసీపీ శ్రేణులు ఆమెకు నివాళి అర్పించారు. కాగా శనివారం ఆమె అంత్యక్రియలు జరుగుతాయని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## నేటి సాధారణ సమావేశము వాయిదా

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో శుక్రవారం నిర్వహించవలసిన సాధారణ సమావేశాన్ని వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొంత మంది కౌన్సిలర్లు ఆ సమావేశంలో కొన్ని అంశాల పైన ఫైల్స్ చూడాలని కోరారని, అందువలన ఈ సమావేశాన్ని వాయిదా వేయడమైనదని, సాధారణ సమావేశం ఫిబ్రవరి 21వ తేదీ శుక్రవారం నిర్వహించబడునని వివరించారు. అయితే నేడు నిర్వహించవలసిన బడ్జెట్ కు సంబంధించిన ప్రత్యేక సమావేశం యధావిధిగా నిర్వహించబడుతుందని తెలిపారు. వైస్ చైర్ పర్సన్ లు, కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో మెంబర్లు, కో-ఆప్షన్ మెంబర్లు గుర్తించాలని సూచించారు.

## గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### - టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్వి రమేష్



ప్రజాభూమి, వేంపల్లె

మహాత్మాగాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దామని తెలుగుదేశం పార్టీ వేంపల్లె పట్టణ అధ్యక్షుడు ఆర్వి రమేష్ పేర్కొన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించారని, ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీ చూపిన మార్గంలో నడవాలని కోరారు. అప్పుడే దేశం సర్వోన్నతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతిరెడ్డి శివ, డివి సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, భానుకిరణ్, గోపాల్ రెడ్డి, ప్రకాష్, సురేష్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కాపు కమ్యూనిటీకీ స్థలాన్ని కేటాయించండి

### - టిడిపి ఇంచార్జ్ బిటెక్ రవికి వినతిపత్రం- టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర



ప్రజాభూమి, వేంపల్లె

నియోజకవర్గంలో అతిపెద్ద మండల కేంద్రమైన వేంపల్లె పట్టణంలోనీ కాపు కమ్యూనిటీకీ సంబంధించిన సభా భవనం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని టిడిపి వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర కోరారు. ఆ మేరకు పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బిటెక్ రవికి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాలు కోసం స్థల కేటాయింపుతో పాటు భవనాన్ని కూడా నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి, తీరా మోసం చేశారని మండిపడ్డారు. తమ కూటమి ప్రభుత్వంలో అండగా నిలబడి కాపు సామాజిక వర్గానికి స్థల కేటాయింపు చేయాలని బిటెక్ రవిని వీరభద్ర విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన తప్పకుండా స్థలాన్ని కేటాయింపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి బలిజ సంఘం ఉపాధ్యక్షులు యడాల రామచంద్ర, ఎద్దుల రామచంద్ర, నాయకులు వేమాకుమార్, కంతూరి వెంకటేష్, యడాల జగదీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ సమానత్వం

### - రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ జి.మనోహర్



ప్రజాభూమి, వేంపల్లె

అమరవీరుల త్యాగాల ఫలితమే మనకు స్వేచ్ఛ సమానత్వం లభించిందని రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ జి.మనోహర్ అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం కోసం మహనీయులు తమ జీవితాలను బలిదానం చేశారన్నారు. దీంతో మాతృభూమికీ స్వేచ్ఛ వాయువు ప్రసాదించి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేశారన్నారు. వీరి త్యాగాలను మరువకూడదని, వారి బాటలో నడిచి దేశ అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ అధికారులు ఓబుల్ రెడ్డి, మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు గంగాధర్, నాగలక్ష్మిదేవి, షఫివుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె

ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ట్రిపుల్ ఐటి గాత్ర విభాగం విద్యార్థులు పంచరత్న కృతులు, దివ్య నామ సంకీర్తనలను ప్రదర్శించారు. గాత్ర అధ్యాపకులు ఎం.జ్యోతీశ్వరన్, శ్రీలక్ష్మి లు తమ విధ్యార్థుల బృందంతో సంగీతం అందించారు. సాంస్కృతిక కళా విశిష్టతను ఆధునిక సమాజంలో వీటి అవసరాన్ని తెలియపరిచారనీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అభినందించారు. అంతేకాకుండా డైరెక్టర్ ని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ ఏఓ రవికుమార్, క్యాంపస్ మెయింటనెన్స్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రెడ్డి, లలిత కళా విభాగధిపతి మోహిద్దిన్ ఖాన్ పాల్గొన్నారు.

## మానవతకు ఉచిత బాడీ ఫ్రీజర్

### - దాతల సహకారం ఎనలేనిది, మరవలేనిది- ఉత్తమ సమాజ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలి

ప్రజాభూమి, వేంపల్లె

మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రొద్దుటూరుకు చెందిన దాత మేడా వెంకట వీర బ్రహ్మం, నాగరత్నమ్మ దంపతులు బాడీ ఫ్రీజర్ ని విరాళంగా అందించినట్లు సంస్థ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. కొప్పరపు నరసింహులు జ్ఞాపకార్థం వీరి మేనల్లుడైన దాత మేడా వెంకట వీర బ్రహ్మం బాడీ ఫ్రీజర్ ని మానవత స్వచ్ఛంద సేవా సంస్థకీ అందజేశారని, దీనిని నేడు శుక్రవారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో దాత చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ బాడీ ఫ్రీజర్ అనేకమందికి అవసరమైన సేవగా నిలవనుందని, మానవత ద్వారా సౌకర్యవంతమైన పరిష్కారాన్ని అందించేందుకు వీరి సహకారం ఎనలేనిది, మరవలేనిదన్నారు. అలాగే ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## చందా మల్లమ్మ నేత్రదానం - ఇద్దరు అంధులకు చూపు

ప్రజాభూమి, వేముల





వేముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చందా మల్లమ్మ (85 సంవత్సరాలు) గురువారం మరణించడం తో ఆమె కుమారులు మల్లిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాగ మల్లారెడ్డి, కోడళ్ళు పార్వతి, నాగ రత్నమ్మ, లీలావతి, మనవల్లు మల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి,మనవరాళ్లు మహేశ్వరి, డాక్టర్ సుకన్య, మారుతీ, వెన్నెల లు నేత్రదానానికి అంగీకరిస్తూ మల్లమ్మ మనవరాలు,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య సమక్షంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో నేత్రదానం పై అవగాహన కలిగి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం 9966509364 లేదా 7093204537 లకు సంప్రదించి అంధరహిత సమాజం కోసం ప్రతి కుటుంబం నేత్రదానం పుణ్య కార్యాన్ని ఒక సంప్రదాయం గా అలవరచుకోవాలన్నారు.ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## పులివెందుల అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్నది కూటమి ప్రభుత్వ నాయకులే

### మెడికల్ కాలేజీకి వచ్చిన 50 సీట్లను వెనక్కు పంపించిన ఘనత కూడా మీదే

### బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

### అభివృద్ధి అంటే వైయస్, వైయస్ అంటే అభివృద్ధి

### వైకాపా నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలో అడుగడుగునా అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నది టిడిపి నాయకులేనని, మెడికల్ కాలేజ్ కు వచ్చిన 50 సీట్లు వెనక్కి పంపించిన ఘనత కూడా కూటమి ప్రభుత్వం దేని, అభివృద్ధి అంటే వైయస్, వైయస్ అంటే అభివృద్ధి అని, పులివెందులలో జరిగిన 800 కోట్ల రూపాయ లు అభివృద్ధి పనులు మీకు కనిపించలేదా అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓ.రసూల్, లు ప్రశ్నించారు. ఈ సందర్భంగా గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు 90% పూర్తి అయ్యా యన్నారు. ఉన్న 10 శాతాన్ని ఎనిమిది నెలలు గడిచినా కూడా మీ ప్రభుత్వంలో మీరు ఒరగ బెట్టింది ఏమిటి అని వారు ప్రశ్నించారు. నిన్న కలెక్టర్ కు పట్టణంలో నిలిచిపోయిన అండర్ డ్రైనేజీ, రోడ్డు విస్తీర్ణత, స సెంట్రల్ బోలె వార్డు పనులు పెండింగ్లో ఉన్న పనులను పూర్తిచేయాలని అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇంటింటికి వెళ్లి రేషన్ బండ్ల ద్వారా బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రేషన్ తెచ్చుకునేం దుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నా రు. మూడు, నాలుగు రోజులు కన్నా డీలర్లు ఎక్కువ ఇవ్వడం లేదని వారన్నారు. ఇవన్నీ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహ రిస్తున్నారంటే ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిం చారు. కరోనా కష్ట కాలంలో రైతులు తాము పండించిన చీని అరటి పంటలను కొనుగోలు చేసే దిక్కు లేక, లబోదిబోని రైతన్నలు అంటూ ఉంటే వారి బాధను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప లకు చెప్పి లారీలు, ఏర్పాటుచేసి వారి తోటలలో పండించిన పంటలను కొనుగోలు చేసి వారి అకౌంట్లో 11 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఇక్కడే గాని అవినీతికి తావు లేకుండా రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు.జగనన్న కాలనీలో నిలబడిపోయిన ఇండ్ల నిర్మాణాలు మీ ప్రభుత్వంలో పూర్తి చేయాల తప్ప లబ్ధిదారులకు మళ్లీరెండు సెంట్లు మూడు సెంట్లు స్థలం ఇస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పులివెందు లలో నిలిచిపోయిన పనులను మీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకు రావాలన్నారు. సింహాద్రిపురం మండలంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ 90% గత ప్రభుత్వంలో పనులు పూర్తయితే ఈ ప్రభుత్వంలో 10% పనులు పూర్తి చేసేందుకు 8 నెలల పైన పట్టిందన్నారు. ఈ ఎనిమిది నెలల కూటమి ప్రభుత్వంలో పులివెందుల నియోజకవర్గంలో మీరు అభివృద్ధి చేసింది ఏమిటో చెప్పాలని వారి ప్రశ్నించారు. టిడిపి నాయకులు నిజానిజాలు తెలుసుకొని వాస్తవాలు మాట్లాడాలని వారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఆర్టీసీ బస్టాండ్, రాణి తోపు, మినీ సెక్రటేరియట్, మున్సిపల్ కార్యాలయం, మెడికల్ కళాశాల, సెంటర్ బోలె వార్డ్, ఏపీ కార్లు అగ్రికల్చర్ ఆర్టికల్చర్ కళాశాలలో, ఉలిమెల్ల రోడ్డులో ఉల్లిమెళ్ళ లేక్, వందలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ఆదిత్య బిర్లా ఫ్యాక్టరీని నిర్మించడం జరిగిందన్నారు. ఇవన్నీ అభివృద్ధి పనులు కాదా మీకు కనిపించలేదా అని వారు ప్రశ్నించారు. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులతో బోర్లు వేస్తే అవి మీ సొంత డబ్బులు పెట్టి వేపించుకున్నట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మీకు చేతనైతే నిధులు తెప్పించి పులివెందులను బెస్ట్ మున్సిపాలిటీగా తీర్చిది ద్దాలన్నారు. వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో మీ కలలను సాకారం చేసుకోండి

### కెనరా బ్యాంకులో ఖాతాదారులకు మెరుగైన సేవలు

### నూతనంగా పునరుద్ధరించిన కెనరా బ్యాంకు ను ప్రారంభించిన జనరల్ మేనేజర



ప్రజాభూమి, పులివెందుల

కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో మీ కలలను సాకారం చేసుకోవాలని తిరుపతి సర్కిల్ కార్యాల య జనరల్ మేనేజర్ పాండురంగ మితంతయ్య అన్నారు. గురువారం పట్టణంలోని పార్లపల్లి రోడ్డు లో నూతనంగా పునరుద్ధరించిన కెనరా బ్యాంక్ ను జనరల్ మేనేజర్ పాండు రంగ మితంతయ్య, కడప ఏజయం మురళీ కృష్ణ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంగా కెనరా బ్యాంకు కృషి చేస్తుందని, కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో నీ కలలను సాకారం చేసుకోవాలని ఆయన అన్నారు. మా బ్యాంకులో కారు లోను, హౌసింగ్ లోన్, గోల్డ్ లోన్, సదుపాయం ఉందన్నారు. తక్కువ వడ్డీలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉన్నత చదువు రుణ సదుపాయం, ఎటువంటి తనకా లేకుండా రూ 7.50 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు 0.50 వడ్డీ రాయితీ సౌకర్యం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతకుముందుగా బ్యాంకు సిబ్బంది వారిని బ్యాండ్ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి పూల బొకేలు అందజేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోల్డ్ లోన్ విషయంలో సిబ్బంది ప్రజలకు సహకరిస్తూ ఎన్నో అవార్డులను సొంతం చేసుకుందన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల బ్యాంకు చీఫ్ మేనేజర్ వి.కృష్ణ చైతన్య , సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, సమరసింహ ఫర్టిలైజర్స్ యజమాని సారెడ్డి గంగాధర్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది, సి ఓ లు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు .

## సత్యం, అహింస మార్గాలే మహాత్మా గాంధీ జీవితం- జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్




ప్రజాభూమి, వేంపల్లె

సత్యం, అహింస మార్గాలే మహాత్మా గాంధీ జీవితమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు. గాంధీ వర్ధంతి సంధర్భంగా స్థానిక వేంపల్లి పట్టణంలోని తన కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోమ యోధుడు మహాత్మా గాంధీ అని చెప్పారు. జీవితాంతం సత్యం, అహింస తో పాటు సర్వజీవులందు ప్రేమ చూపాలని చెప్పిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గం లో పోరాడి యావత్ భారత దేశ జాతికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు జాతి పిత మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లికార్జున, గంగులయ్య, నారాయణరెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల



ప ు లి వె ం ద ు ల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపం లో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో మాఘమాసం మొదటి గురువారాన్ని పురస్కరిం చుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహా రతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించా రు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందుల లో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయి బాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియ జేశారు .అందరం భక్తులకు అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం: మందకృష్ణ కు పద్మశ్రీ ఇవ్వడం గర్వకారణం

### మందకృష్ణ మాదిగ ఇలాంటి పురస్కారాలు మరెన్నో అందుకోవాలి


### జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి



ప్రజాభూమి పులివెందుల టౌన్

కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో గల ఎన్డీఏ ప్రభుత్వం మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించి కేంద్ర ప్రభుత్వం మాదిగలను గౌరవించిందని టిడిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అంబకపల్లి మునయ్య అన్నారు. గురువారం ఎర్రగుడి పల్లె లోని తన నివాస సమీపంలో నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగ ఫలాలు దేశంలోని అట్టడుగు వర్గాలకు చేరువ చేయాలనే దృఢ సంకల్పంతో గత 30 సంవత్సరాలుగా నిస్వార్ధంగా అలుపెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి, చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. కేంద్ర ప్రభుత్వం మాదిగలను గుర్తించి పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. మందకృష్ణ మాదిగ ఇలాంటి పురస్కారాలు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, నరసింహ, ఈశ్వరయ్య, బాల గంగన్న, బ్రహ్మయ్య, రమణ, కిషోర్, అభిరామ్, బాలాజీ, షేక్ బాబావలి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు గీత కులాలు దరఖాస్తు చేసుకోండి



ప్రజాభూమి, పులివెందుల

గీత కులాలు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా 10% రాయితీతో మద్యం షాపులను కు గౌడ కులస్తులు , ఈడుగ కులస్తులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి అన్నారు. గురువారం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లాకు 14 షాపులు మంజూరు అయ్యాయని అందులో మూడు షాపులు పులివెందుల టౌను, వేముల , చక్రాయపేటకు, మండలాలకు మద్యం షాపులు మంజూరు అయ్యాయన్నారు. మద్యం షాపులకు సంబంధించి ఈనెల 27న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది అన్నారు. గౌడ, ఈడిగ కులాలకు చెందిన వారు ఎవరైనా అర్హులైన వారు ఉంటే మద్యం షాపులకు సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫిబ్రవరి 5 చివరి తేదీ అని ఆరవ తేదీ దరఖాస్తులను పరిశీలించి ఏడవ తేదీ కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డిపి ద్వారా అర్హులైన వారికి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం/వైఎస్సార్

# లేఅవుట్ల యజమానులు అనుమతులు పొందాలి
## అనుమతులు లేని లేఅవుట్లలో కొన్న, అమ్మిన నేరం

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మేజర్ పంచాయతీలో లేఅవుట్ల యజమానులు అనుమతులు పొందే విక్రయించాలని లేనిచో చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఎంపీడీవో దివాకర్, మేజర్ పంచాయతీ విస్తరణా ధికారి మంజులాదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వారు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలంటే ఆప్రాంతం పంచాయితీలో అనుమతులని పొంది ఉండాలని లేనిచో ప్రభుత్వ అభివృద్ధి పనులు నిర్వహించేందుకు వీలుపడదని తెలిపారు. ఇప్పటినికైనా లేఅవుట్లు వేసిన యజమానులు గ్రామపంచాయతీ అనుమతులు పొందకుంటే త్వరలోనే ఉన్నతాధికారుల ఆదేశాలతో వారిపై పంచాయతీరాజ్ చట్టం 1994 సెక్షన్ 121 ప్రకారము చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇప్పటివరకు ముదిగుబ్బ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్లు 1192-3, 814, 820-ఏ, 1191-2, 823-బి1ఏ, బి1బి , బి1సి, 824-బి, 827-ఏ, 439, 455ఏ-2, 1189-1, 434-1, 433, 436, 437-2ఏ, 440ఏ-1, 1225-3, 1224-3, 1224-5, 1024-ఏ1, 1037-1, 1025, 1027-ఏ2, 1028, 1009 లలో సుమారు 100 ఎకరాలకు పైగా భూములలో వెంచర్లు వేసి విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటిలో ఇకనుండి భూ యజమానులు అనుమతులు లేకుండా విక్రయిస్తే పైన తెలిపిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెంచర్ల ద్వారా పంచాయతీకి వచ్చే ఆదాయంతో పంచాయతీలు అన్ని రకాలుగా మౌలిక వసతులు కల్పించుకోవచ్చు అని ప్రజలు గుర్తుంచుకోవాలని తెలిపారు.

# స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి
## -మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాభూమి హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వయం ఉపాధి పథకం కింద రుణాల పొందేందుకు ప్రభుత్వ నిబంధనల మేరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు సూచించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఇందుకు సంబంధించిన వివరాలను వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హిందూపురం పురపాలక సంఘంలో వెనకబడిన తరగతులు, కాపు, ఈబిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ తదితర కులాలకు చెందిన వారు స్వయం ఉపాధి పథకం కింద యూనిట్లు నెలకొల్పటకు బుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం బిసి కార్పొరేషన్ ద్వారా 120 యూనిట్లు, ఈబిసి వారికి 9 యూనిట్లు, ఇందులో వెల్ఫేర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా 4 యూనిట్లు, కమ్మ కార్పొరేషన్ ద్వారా 2 యూనిట్లు, రెడ్డి కార్పొరేషన్, ఆర్యవైశ్య కార్పొరేషన్, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఒకటి చొప్పున యూనిట్లు అయినట్లు చెప్పారు. దీనికి తోడు స్వయం ఉపాధి పథకం కింద జనరిక మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకునేందుకు 6 యూనిట్లు మంజూరు కాగా ఇందులో బీసీ కులాలకు3 యూనిట్లు, ఈ బీసీ వారికి 1, కమ్మ, రెడ్డి కులాలకు ఒకటి చొప్పున మంజూరయ్యాయన్నారు. మెడికల్ షాపులను ఏర్పాటు చేసేందుకు బీ.%దీ% ఫార్మసీ, ఢీ ఫార్మసీ పూర్తి చేసిన నిరుద్యోగ బీసీ, ఈ బీసీ కులాలకు చెందిన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు బీసీ, ఈ బి సి కులాలకు చెందిన 21 నుండి 60సం.ల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. అలాగేకాపు కార్పొరేషన్ (బలిజ, కాపు, ఒంటరి, తెలగ కులాల) పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 50సం.లు లోపున వయసు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 7వ తేదీ ఆఖరి గడువుగా కమిషనర్ తెలిపారు. ఆన్ లైన్, సచివాలయం, ఇంటర్ నెట్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసిన అనంతరం దరఖాస్తు ప్రతి తో పాటు కులం, జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫోటో, బ్యాంకు పాసుపుస్తకం, సెల్ నెంబరు జతపరచి మునిసిపల్ కార్యాలయములోని మెప్మా విభాగం లో సమర్పించాలని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వివరించారు.

# దరఖాస్తులు ఆహ్వానం
## మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు బీసీ కార్పొరేషన్ ద్వారా 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఏ పి ఓ బి ఎం ఎం ఎస్ ద్వారా రుణాల మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సరస్వతి గురువారం తెలిపారు. రుణాలపై ఆమె వివరిస్తూ బీసీ కులాలకు 41 యూనిట్లు, కాపు కార్పొరేషన్కు పది యూనిట్లు, ఇతర వెనుకబడిన వర్గాలకు 14 యూనిట్లు మంజూరు అయినట్లు తెలిపారు. రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోనందుకు చివరి గడువుగా తెలిపారు. మరిన్ని వివరాలకు ఏ పి ఓ బి ఎం ఎం ఎస్ వెబ్ సైట్ మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చున్నారు. దరఖాస్తులు సైతం ఇదే వెబ్ సైట్ ద్వారా చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి ,అర్హత ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# శాంతి న్యాయవాది మహాత్మాగాంధీ - ఘనంగా గాంధీజీ వర్ధంతి
## - జనసేన పార్టీ సమన్వయకర్త డాక్టర్ హరీష్

ప్రజాభూమి, వేంపల్లె:



బ్రిటిష్ పాలన నుండి దేశ స్వాతం త్ర్యం కోసం అహింసా పోరాటానికి మహాత్మాగాంధీ నాయకత్వం వహించిన శాంతి న్యాయవాదని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ హరీష్ అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ మాటలు మిలియన్ల మందికి స్ఫూర్తినిచ్చాయని, ఆయన దేశ పితామహుడిగా పరిగణించబడ్డాడని తెలిపారు. అహింస, సత్యం, సరళత అనే తత్వం నేటికీ మనకు స్ఫూర్తినిస్తూనే ఉందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం స్వాతంత్ర్యం పట్ల ఆయన చూపిన నిబద్ధత భారతదేశ స్వాతంత్ర్యానికి మార్గం సుగమం చేసిందని, మన దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. ప్రేమ, శాంతి, అహింస సందేశాన్ని వ్యాప్తి చేయడం ద్వారా గాంధీజీ వారసత్వాన్ని గౌరవిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మల్లికార్జున, శ్యామ్, దేవా, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్ ....

**వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన నారా లోకేష్ మదిలో పుట్టిన వినూత్న ఆలోచన**

**సీఎం చంద్రబాబు కి, మంత్రి లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఈ సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ**

**వాట్సప్ గవర్నెన్స్ ని సద్వినియోగం చేసుకోవాలనీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపు.**

ప్రజాభూమి,పుట్టపర్తి:



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో ఆయన సీఎం చంద్రబాబు నాయుడు కి , మంత్రి నారా లోకేష్ కి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నారు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ కి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతం లోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొంద వచ్చున్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని.. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండ దన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.

# రేపు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే

**-డివిజన్ పరిధిలోని జూనియర్ కళాశాలల విద్యార్థినులు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులకు ఆహ్వానం**

**-జిల్లాలో న్యాక్ 'ఏ' గ్రేడ్ సాధించిన ఏకైక డిగ్రీ కళాశాలగా గుర్తింపు**

**-కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్. ప్రగతి పిలుపు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉన్నత ప్రమాణాలను, సదుపాయాలను విద్యార్థినులకు అందించడమే ధ్యేయంగా కృషిచేస్తున్నట్లు ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ, స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 1వ తేదీన కళాశాలలోని సదుపాయాలపై, డిగ్రీలో ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ కోర్సుల గురించి అవగాహన కోసం 'ఓపెన్ డే' పేరుతో సీనియర్ ఇంటర్ విద్యార్థులకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లోని ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థినులు, తల్లిదండ్రులను, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులను కళాశాలకు ఆహ్వానిస్తున్నా మన్నారు. కళాశాలలోని అత్యాధునిక ప్రయోగశాలలు, కంప్యూటర్ విద్య, జెకెసి, లాంగ్వేజ్ ల్యాబ్స్ తో పాటు ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి, స్పోర్ట్స్ సెంటర్లను విద్యార్థినులు సందర్శించే విధంగా ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఉన్నత విద్యార్హతలు, విశేషమైన అనుభవం కల్గిన అధ్యాపకుల బోధన వలన కళాశాల ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నదని పేర్కొన్నారు. హాస్టల్ వసతితో పాటు, దాతల సహకారంతో ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని, మినరల్ వాటర్ సదుపాయాన్ని ఏర్పాటుచేశామన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను, మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందించడంలో ఎస్కే యూనివర్సిటీలోనే కాకుండా, రాష్ట్రస్థాయిలోనే ఎంతో పేరు కల్గిన తమ కళాశాలను సందర్శించి, వాస్తవాలను పరిశీలించాలని విద్యార్థినులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ సూచించారు. కళాశాలను సందర్శించే విద్యార్థినులకు క్విజ్, పాటల పోటీలు నిర్వహించి బహుమతులందజేస్తామని, హాజరైన వారందరికీ భోజన సదుపాయం ఏర్పాటుచేస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# బీటెక్ రవి నీకు జూదాలపై ఉన్న అవగాహన రైతులపై లేదు

**తుంగభద్ర నుంచి చిత్రావతికి నీళ్లు తెప్పించిన ఘనత వైఎస్ అవినాష్ రెడ్డిదే**

**ఎంపీ కాక ముందే రైతుల సమస్యలు తెలుసుకుని అనంతపురం కు పాదయాత్ర చేసిన ఘనత కూడా అవినాష్ రెడ్డి దే**

**వైకాపా నాయకులు**

ప్రజాభూమి, లింగాల



బీటెక్ రవి నీకు జూదాలపై ఉన్న అవగాహన రైతులపై లేదని, తుంగభద్ర నుంచి చిత్రావతికి నీళ్లు తెప్పించిన ఘనత వైఎస్ అవినాష్ రెడ్డి అని, ఎంపీ కాకముందే రైతుల సమస్యలు తెలుసుకుని అనంతపురం కు పాదయాత్ర చేసిన ఘనత ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అని, లింగాల మండల కన్వీనర్ బాబు రెడ్డి, వెలిదండ్ల సర్పంచ్ మల్లికా ర్జున రెడ్డి, చిన్న కూడాల సర్పంచ్ నాగేంద్ర నాథ్ రెడ్డి, మాజీ సింగల్ విండో మల్లి కేశవరెడ్డి, రామట్ల పల్లె జగన్మోహన్ రెడ్డి, పెదకూడాల కృష్ణారెడ్డి, ఇంటి ఓబయపల్లె మధుసూదన్ రెడ్డి, మండల యూత్ నాయకుడు మనోహర్ రెడ్డి లు అన్నారు. ఈ సంద ర్భంగా గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ365 రోజులు రైతులకు నీరు ఇచ్చిన గొప్ప వ్యక్తి వైస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. 2014లో సొంత నిధులు తో పులివెందుల ప్రాంతాలకి పైప్ లైన్ ద్వారా సాగునీరు అందించిన ఘనత వైఎస్ఆర్సిపి దే అన్నారు. బిటెక్ రవి నువ్వు పులివెందుల అసెంబ్లీ రాజకీయాలకు క్రొత్త కావచ్చు మా నాయకుడు అవినాష్ రెడ్డి లింగాల మండలం నుంచే రాజకీయ ఆరంగ్రేటం చేసి రైతుల సమస్యలు తెలుసుకుని చిత్తశుద్ధితో ఆయన ఎంపీ కాకమునుపే నియోజకవర్గం రైతులకు నీళ్లు ఇప్పించాలనే సంకల్పం తో పులివెందుల నుంచి అనంతపురం కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసి తుంగభద్ర నుంచి చిత్రావతి కి రైతులకు నీళ్లు తెప్పించిన ఘనత మా నాయకుడిది అన్నారు. అలాగే లింగాల కుడికాలువ వద్ద రైతుల కోసం పూడిక తీత, తుంపెర డీప్ కట్ దగ్గర స్వంత నిధులతో రైతుల కోసం షెడ్ నిర్మించి మన నీటి వాటా కోసం తుంపెర డీప్ కట్ దగ్గరే రాత్రి పగలు జాగరణ చేయడానికి ఎంపీ నిధుల ద్వారా షెడ్ నిర్మించడం జరిగింది అన్నారు. ఆవిధంగా నీటిని తెచ్చుకొనే పరిస్థితి నుంచి చిత్రావతి లోనే 10 టీఎం సీ ల నీరు నిల్వ ఉంచి 365 రోజులు రైతులకు కాలువల ద్వారా నీరు అందించిన ఘనత మా నాయకులు జగన్ మోహన్ రెడ్డి , అవినాష్ రెడ్డి లదే అన్నారు. గత 2014 మీ ప్రభుత్వం హయాం లో రైతుల కోసం ప్రభుత్వం పూర్తి చేయలేని పైప్ లైన్ పనులను తన స్వంత నిధులతో దాదాపు రెండు కోట్లు ఖర్చు పెట్టి తాతిరెడ్డి పల్లి, కోమనూ తల, ఎగువపల్లి, దిగువపల్లి, మురారి చింతల, లోపట్నూతల గ్రామాల రైతులకు పైప్ లైన్ లు వేసి సాగు నీరు అందించిన ఘనత మా నాయకుడిది అన్నారు. అరటి రైతులకు 2016 -17 సమయం లోనే టన్ను కు 20 వేలు పై చిలుకు ధర లభించిం ది, ఎప్పుడైనా రైతు ల పంట మార్కెట్ కు అనుగునంగా ధరలు ఉంటాయి , అరటి కి చీని కి తేడా తెలయని నువ్వు అరటి ధరల గురించి మాట్లాడితే ఎలా, అరటి రైతుల కోసం జగన్ మోహన్ రెడ్డి కోట్లు వెచ్చించి 95 శాతం పనులు చేసి శీతల గిడ్డంగి నిర్మిస్తే ఇంకో 5 శాతం పనులు పూర్తి చేసి దాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురాలేని నువ్వు రైతుల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. కమిషన్ లు వచ్చే మాట వాస్తవం అయితే ఈ రోజు అరటి కి ఉన్న రేట్ ను అలాగే కొనసాగించి కమిషన్ లు తీసుకోలేదని నిరూపించు, ఎప్పుడైతే వచ్చే నాలుగు సంవత్సరా ల కాలం అరటి రేట్ తగ్గితే అప్పుడు నువ్వు కమిషన్ తీసుకున్నట్లే అని ప్రజలు భావించ వలసి వస్తుంది అన్నారు. ఈ సవాలు ను స్వీకరించగల వా, మార్కెట్ రేట్ అనేది డిమాండ్, పంట దిగుబడి మీద ఆధారపడి ఉంటుంది అన్నారు. ఇకనైనా కమిషన్ లు అంటూ మాట్లాడటం మానుకో వారు హితవు పలికారు. పులివెందుల నియోజకవర్గం లో చీని రైతుల కోసం చీని ధరల రేట్ పై ఉన్న దళారుల చూట్ కూడా లేకుండా చేసి మార్కెట్ యార్డ్ నిర్మించి రైతు లే స్వంతంగా మార్కెటింగ్ చేసుకునేలా చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి దే అన్నారు. నీకు జూదం, కోడి పందేలు, మట్కా దోపిడీ ల పై ఉన్న అవగాహన రైతుల పక్షాన పోరాడటం పైన ఉండదు అన్న మాట అక్షర సత్యం ఊరికే అధికారం ఉంది కదా అని కల్లిబొల్లి మాటలు అసత్య ఆరోపణలు చేయడం మానుకోని చిత్తశుద్ధి తో పనిచేయాలని హితవు పలికారు .

# విద్యాసంస్థల ప్రతి వాహనానికి తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలి

**స్కూల్ బస్ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలి**

**మద్యం సేవించి వాహనాలు నడపరాదు**

**సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు**

ప్రజాభూమి పోరుమామిళ్ల:



రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తపై డ్రైవర్లకు, క్లీనర్లకు పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని కలసపాడు లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్ మరియు రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నరు. రోడ్డు ప్రమాదాలలో డ్రైవర్ల నిర్లక్ష్యం మరియు అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్స్ బస్ ల కి సంబంధించి అన్ని వాహన పత్రాలు కలిగి వుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలన్నారు. వర్షాకాలంలో డ్రైవర్ అప్రమత్తంగా లేకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. పిల్లలని స్కూల్ కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక, ముందు చూసుకొన్నాకనే వారిని దించాలి, పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. వర్షా కాలంలో బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్ మరియు వైపర్స్ పనిచేస్తున్నాయో లేదో చెక్ చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమ తమ పిల్లలని స్కూల్స్ కి బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఈ సంధర్బంగా తెలియజేశారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్ , ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కలసపాడు ఎస్.ఐ గణ మద్దిలేటి, పోలీస్ సిబ్బంది, స్కూల్ బస్సు డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.
and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677